కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేఖరులు కావలెను.
సెల్: 8247526179

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 16 విశాఖపట్నం, 19 అక్టోబరు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## మహిళా శిశు సంక్షేమానికి పెద్దపీట వేద్దాం : సీఎం జగన్



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** సంపూర్ణ పోషణ కార్యక్రమంపై ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సమీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని అత్యంత నిశితంగా పర్యవేక్షించాలి. అంగన్ వాడీలలో సూపర్ వైజరీ వ్యవస్థ ఎలా పనిచేస్తుందన్నదానిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. బలమైన ఎస్ఓపీని రూపొందించాలి. డ్రై రేషన్ పంపిణీ పైనా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఇప్పుడు అమలవుతున్న విధానంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. రేషన్ నాణ్యత విషయంలో ఎక్కడా లోపాలు ఉండకూడదు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి రక్తహీనత, పౌష్టికాహార లోపం ఉన్న వారిని గుర్తిస్తున్నారు. వారందరికీ కూడా పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలి. మందులు ఇచ్చే బాధ్యతను ఆరోగ్యశాఖ తీసుకుంటుంది. పౌష్టి కాహారం ఇచ్చే బాధ్యతను మహిళా, శిశుసంక్షేమ శాఖ చేపట్టాలి. ఈ విషయంలో వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశుసంక్షేమశాఖ మధ్య సమన్వయం ఉండాలన్నారు. దీనివల్ల గ్రామస్థాయిలో పూర్తిస్థాయిలో రక్తహీనతను నివారించ గలుగుతామని అన్నారు. ఇచ్చిన పౌష్టికాహారాన్ని వారు తీసుకుంటున్నారా? లేదా? రక్తహీనత సమస్య తగ్గుతోందా? లేదా? అన్నదానిపై దృష్టిపెట్టాలి.

సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారం అందిస్తున్న సమయంలోనే గర్భిణీలు, పిల్లలకు టీకాలు అందించారా? లేదా? అన్నదానిపై పర్యవేక్షణ చేయాలని సీఎం ఆదేశించారు. ఒకవేళ టీకాలు మిస్ అయితే వెంటనే వేయించేలా చర్యలు తీసు కోవాలన్న సీఎం ఈ మేరకు సంబంధిత గ్రామానికి చెందిన ఏఎన్ఎంను ఆ సమయంలో అక్కడే ఉండేలా చూడాలన్న సీఎం అలాగే పిల్లలు వయసుకు తగ్గ బరువు ఉన్నారా? లేదా? అన్నదానిపై కూడా అక్కడే పరిశీలన చేయాలని ఆదేశించారు. ఎవరైనా పిల్లల్లో పౌష్టి కాహారం లోపం ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ వివరాలన్నీ కూడా ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు అయ్యేలా చూడాలి, రక్తహీనత, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న

(మిగతా 2లో)

## అన్నపూర్ణ అవతారంలో రాజశ్యామల అమ్మవారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శ్రీ శారదాపీఠంలో రాజశ్యామల అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు కొనసాగుతున్నాయి. అమ్మవారు. బుధవారం అన్నపూర్ణా దేవి అవతారంలో దర్శనమిచ్చారు. అన్న పాత్ర, గరిటె చేతపట్టిన అమ్మవారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు అమ్మవారి అలంకరణకు హారతులిచ్చి పూజలు చేసారు. లోక కళ్యాణార్థం పీఠాధిపతులు స్వరూపా నందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు చేపట్టిన రాజశ్యామల యాగం నాలుగో రోజు కూడా కొన సాగింది. మరోపక్క రాజశ్యామల ఆల యంలో శ్రీచక్రానికి పండితులు. నవా వరణార్చన నిర్వహిస్తున్నారు. భక్తులకు భోగభాగ్యాలు సిద్ధించాలని ఆకాంక్షిస్తూ శ్రీమత్ దేవీ భాగవతాన్ని పారాయణ చేస్తున్నారు. డాక్టర్ ధూళిపాళ ప్రభాకర కృష్ణమూర్తి రాముని

(మిగతా 2లో)



## విపత్తుల నివారణ పై ప్రత్యేక దృష్టి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నంలో వాతావరణం మార్పు, విపత్తుల నివారణ పై జీవీఎంసీ ప్రత్యేక దృష్టి సారించిందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె విశాఖలో వాతావరణ మార్పు, విపత్తుల నివారణ పై జీవీఎంసీ, సస్టైన్బుల్ రెసిలెన్స్ యూనిట్ ఆధ్వర్యంలో ఫోర్ పాయింట్ హోటల్లో నందు నిర్వహించిన టీ - క్యాప్ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ సువిశాలమైన విశాఖ నగరంలో సముద్ర తీర ప్రాంతం, ఎన్నో ఫ్యాక్టరీలు కలిగి ఉన్నాయని తెలిపారు. విపత్తుల నియంత్రణకు వాతావరణ సమతుల్యత కోసం జి.వి.ఎం.సి ప్రత్యేక

(మిగతా 2లో)

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం యూపీహెచ్‌సీ నరసింహ నగర్ పరిదిలో గల గోపాలపట్నం-03 సచివాలయం మరియు పెందుర్తి లో గల అయ్యప్ప కోలనీ లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను డా.ఎ.మల్లికర్జున, ఐఏఎస్, జిల్లా కలెక్టర్, విశాఖపట్నం వారు, జీవీఎంసీ కమీషనర్ సాయికాంత్ వర్మ ప్రతీ కౌంటర్ పర్యవేక్షించి డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి సూచనలు చేశారు. పేషెంట్ లతో సంబాషించి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇవి గ్రామీణ ప్రాంతం ఐన సొంట్యం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, రేవిడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గల కోరాడ, మరియు పట్టణ ఆరోగ్య కేంద్రములలో గల 23 సచివాలయాలలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతం 2 కేంద్రములలో OP సాయంత్రం 06:00 గంటల వరకు 916 మంది, పట్టణ ప్రాంతంలో 5078 మందికి మొత్తం 5994 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన %ూ% లో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు గారు తెలియచేశారు.

ఈ వైద్య శిబిరాల్లో డా.పి.జగదీశ్వర రావు గారు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, శ్రీ బి.నాగభూషణం, ఎంపీహెచ్ఈఓ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం కావాలి**

జగనన్నకు చెబుదాం వేదికగా ప్రజల నుంచి వస్తున్న వినతులపై సకాలంలో సరైన విధంగా స్పందించాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపటమే అంతిమ లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. జగనన్నకు చెబుదాం పెందుర్తి మండల స్థాయి కార్యక్రమం స్థానిక జిల్లా సమాఖ్య భవన్లో బుధవారం

(మిగతా 2లో)

## జగన్ రాక్షస క్రీడకు ముగింపు పలకాలి



**రాజమహేంద్రవరం:** రాష్ట్రంలో జగన్ ఆడుతున్న వికృత క్రీడకు ఫుల్‌స్టాప్ పడాలని మాజీ మంత్రులు కిమిడి కళావెంకట్రావు, కొల్లు రవీంద్ర అన్నారు. అధికారులు ఇచ్చే మందులతో చంద్రబాబుకు ఉపశమనం లభించలేదని, చంద్రబాబు హెల్త్ బులిటెన్‌ను కుటుంబ సభ్యులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. చంద్రబాబుతో లాయర్లు రోజువారీ అయ్యే ములాఖత్‌లను కూడా తగ్గించారని, దళితులను చంపిన వారికి, శిరోముండనాలు చేసిన వారికి ఇష్టానుసారంగా ములాఖత్‌లకు అవకాశం ఇస్తున్నారని మండి పడ్డారు. రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబును బుధవారం నారా లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర కారాగారం వద్ద కళావెంకట్రావు, కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. కళా వెంకట్రావు మాట్లాడుతూ "చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై మాకు ఆందోళనగా ఉంది. చంద్రబాబుకు చేసే వైద్య పరీక్షలు, డాక్టర్లు

(మిగతా 2లో)

## సామాజిక న్యాయ యాత్రతో వైసీపీని బలోపేతం చేద్దాం : వైవి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సామాజిక న్యాయ యాత్ర మరియు వై.ఎస్.ఆర్.సి.పి.పార్టీ బలోపేతం దిశగా ఈ నెల అక్టోబరు 26 నుండి నవంబర్ 9 వరకు చేయబోయే బస్సు యాత్ర ఉత్తరాంధ్ర నుండి ప్రారంభించే దిశగా పార్టీ పెద్దలు వై.వి.సుబ్బారెడ్డి, బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పలరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన క్రిష్ణ దాసు కిల్లి కృపారాణి, నియోజక వర్గ ఇన్‌చార్జి సాయిరాజు జిల్లా పరిషత్ చైర్పర్సన్ విజయ, శాసన మండలి సభ్యులు, రామారావు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లతో కలిసి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు నియోజకవర్గ అబ్జర్వర్, టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్.

పార్వతీపురం మన్యం జిల్లాలో ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ తన పర్యటనలో భాగంగా ఈ నెల 26వ తారీఖు నుండి ఉత్తరాంధ్ర నుండి ప్రారంభం చేయబోయే బస్సు యాత్రా కార్యక్రమం విజయవంతం చేసే దిశగా పార్టీ ప్రజా ప్రతినిధులందరితో కలిసి కార్యకర్తల అవగాహన సమావేశం పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమములో ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి మరియు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో బ్రహ్మాండమైన సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు అందించిన ఘనత కేవలం ఒక్క వై.ఎస్.ఆర్.సి.పి. కే దక్కుతుందని, పార్టీ యొక్క

(మిగతా 2లో)



వేపగుంటలో బుధవారం సాయంత్రం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ విద్యార్థులకు కృషీవలుడి రూపంలో ప్రత్యక్షంగా పొలం పనులు నేర్పుతున్న సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ. **విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)**

# ప్రేక్షకులను అలరించిన సురభి వారి మాయా బజార్, శ్రీకృష్ణ లీలలు నాటకాలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం నిదానం దొడ్డి లో వేంచేసిన శ్రీ కామాక్షి అమ్మవారి దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆలయ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను, ఆధ్వర్యంలో స్థానిక వివి రమణ రైతు భారతి కళ్యాణ మండపంలో రెండు రోజులపాటు నిర్వహించిన సురభి వారి, మాయాబజార్, శ్రీకృష్ణ లీలలు నాటకం ప్రేక్షకులు ఎంతగానో ఆకట్టుకుంది. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ జ్యోతి ప్రజ్వల చేసి నాటకాలను ప్రారంభించారు. 136 సంవత్సరాలు చరిత్ర గల సురభి సంస్థ పౌరాణిక నాటకాల ప్రదర్శనలో అత్యున్నత సాంకేతిక విలువలతో ప్రదర్శించి ఆంధ్ర రాష్ట్ర ప్రజలనే కాకుండా ప్రవాసాంధ్రుల అభిమానాన్ని అభిమానాన్ని సైతం చూరగుంది. చలనచిత్ర రంగంలో మరపురాని మాయాబజార్ పౌరాణిక చిత్రాన్ని తలపించే విధంగా నాటక రంగం వేదికపై తనదైన సాంకేతిక విలువలతో మాయాబజార్ నాటకాన్ని రక్తి కట్టించడం సురభి వారికి సాటి మరొకరు లేరని చెప్పాలి. శ్రీకృష్ణ లీలలు నాటకం లో శ్రీకృష్ణుడు గోవర్ధనగిరి ఎత్తడం, కంసుని వధ శ్రీకృష్ణుని విశ్వరూప దర్శనం వంటి అనేక కృష్ణుని లీలా వినోదాన్ని తమదైన శైలిలో ట్రిక్ ఫోటోగ్రఫీతో కూడిన కలర్ సినిమాల నాటకాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా వైసిపి పార్లమెంట్ పార్టీ పరిశీలకులు దాడి రత్నాకర్ నాటక నిర్వాహకులు సంతోష్ ను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శొంఠ్యాణ సతీష్, కోశాధికారి తణుకు రవి, పట్టణ సంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజిబాబు, కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహ చారి, అడ్వైజర్ కడియం శివాచారి, పండూరి సత్యనారాయణ ఉత్సవ కమిటీ సభ్యులు పొన్నాడ లచ్చబాబు, అకోజు వాసు, పెదపాటి గిరి, గొల్తి అప్పారావు, ద్వారపూడి కృష్ణ, పెదపూడి రమేష్, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమర గాయకునికి అద్భుత నాటకంతో నివాళి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సురభి నాటకానికి 136 సంవత్సరాల చరిత్ర ఉందని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తెలిపారు. స్థానిక గౌరపాలెం శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ గౌరీ సేవా సంఘం మల్ల జగన్నాథం ఓపెన్ ఎయిర్ థియేటర్లో ఈనెల 15 నుండి 19 వరకు నిర్వహిస్తున్న కర్రి రమేష్, ఉభయ తెలుగు రాష్ట్రాల నాటకోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి హైదరాబాద్ స్టేషన్ ఘనపూర్ శ్రీ సాయి సంతోషి నాట్యమండలి (సురభి) వారిచే ఘంటసాల బయోపిక్ సాంఘిక నాటకం ప్రదర్శించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దాడి వీరభద్రరావు నాటక రచయిత, దర్శకుడు అయిన శ్రీభాస్కరుని సత్య జగదీష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ పౌరాణికాల నాటకాలతో పాటు సురభి సంస్థ గతంలో దేవదాసు సాంఘిక నాటకాన్ని కూడా ప్రదర్శించేదని తెలిపారు. ఘంటసాల జీవిత చరిత్రతో పాటు ప్రముఖ జానపద కథానాయకుడు కాంతారావు జీవిత చరిత్రను కూడా నాటకంగా మలిచారని అన్నారు. ఘంటసాల నాటకం ఆద్యంతం ఘంటసాల మధుర గీతాలతో పాటు, ఘంటసాల జీవితంలో ఎదుర్కొన్న సన్నివేశాలను హృద్యంగా నటీనటులు ప్రదర్శించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. నాటకంలో ఆపాత మధుర గీతాలు శ్రోతల హృదయాలను రంజింప చేశాయి. ముఖ్యంగా ఘంటసాల పాత్రధారి ఇంద్ర కుమార్ ఘంటసాల పాత్రలో పరకాయప్రవేశం చేసి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. పాటలను ఆలపించేటప్పుడు ఘంటసాల వారి హావ భావాలను ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు పొందారు. నాటక ప్రదర్శనను జిల్లా ఖో ఖో సంఘ అధ్యక్షుడు దాడి జైవీర్ ప్రారంభించారు. నాటకంలో నటించిన కళాకారులను కనకదుర్గమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు సత్కరించారు. కార్యక్రమంలో పెంటకోట బాలకృష్ణ నాటకాల నిర్వాహకుడు కే.యం.నాయుడు, మల్ల సూరిబాబు, దేవాదుల శివాజీ, తదితరులు పాల్గొన్నారు. ఘంటసాల నాటక ప్రదర్శన చూసి మంత్ర ముగ్ధులైన సోదర సమితి సంస్థ వ్యవస్థాపకులు కొణతాల పూర్ణచంద్రరావు సోదరులు 2500, మాజీ కౌన్సిలర్ బొడ్డేడ అప్పారావు వెయ్యి రూపాయలు బహుమతిగా అందజేశారు.

## ఎంపీ మాధవి నిధులతో సమస్యల పరిష్కారానికి కృషి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని గొందిపాకల పంచాయతీలో నెలకొన్న రహదారి, త్రాగునీరు వంటి సమస్యలను అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి నిధులతో పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు తాంబేలి మోహన్‌రావు అన్నారు. మండలంలోని గొందిపాకల పంచాయతీ రోలుగుంట గ్రామంలో పెద బరడ ఎంపీటీసీ సభ్యుడు పొట్టిక లోవరాజుతో కలిసి త్రాగునీటి బోర్ వెల్ నిర్మాణ పనులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యలను ఎంపీ మాధవి దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించిన ఆమె పంచాయతీ పరిధిలో 10 లక్షలతో సిసి రోడ్డును, సమగిరి, తాడిపాలెం, రోలుగుంట, గొడుగుమామిడి గ్రామాలకు త్రాగునీరు బోరులను మంజూరు చేయడం జరిగిందన్నారు. పంచాయతీ సమస్యలను పరిష్కరించి ప్రజలు కష్టాలు తీర్చినందుకు గ్రామ పంచాయతీ ప్రజల తరపున ఎంపీ మాధవికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా సచివాలయం కన్వీనర్స్ పాటుకూరి బెన్నస్వామి, వైసిపి నాయకులు బొబ్బిలి చిన్న, గృహసారథి ఈశ్వర్‌రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

**పంచాంగం**

గురువారం 19-10-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వయుజ మాసం

**తిథి : శు. పంచమి రా. 10.29**

**నక్షత్రం : జ్యేష్ఠ రా. 08.14**

**వర్జ్యం : తె. 04.01 ల 05.34**

## 250 కస్టమర్ టచ్ పాయింట్స్ ల్యాండ్ మార్క్‌ని అందుకున్న స్కోడా ఇండియా


**ముంబయి, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో ప్రీమియం కార్ల తయారీలో అగ్రగామి -సంస్థగా ఉంది స్కోడా ఇండియా. తమ అద్భుతమైన ఉత్పత్తులతో వినియోగదారుల నమ్మకాన్ని గెల్చుకున్న స్కోడా ఇండియా... ఇప్పుడు తాజాగా తన ఉత్పత్తి వ్యూహాలను ప్రారంభించింది. ఇందుకోసం ఈ స్పెషల్ పండుగ సీజన్ ను ఉపయోగించుకుని ఆఫర్లను ప్రకటించింది. తద్వారా స్కోడా ఆటో ఇండియా తన నెట్వర్క్ ను భారతదేశం అంతటా 250 కస్టమర్ టచ్ పాయింట్ లకు విస్తరించే మైలురాయిని సాధించింది. కంపెనీ యొక్క డ్రైవింగ్ కార్లు అయినటువంటి - కుషాక్ %ాఖఎ%, స్లావియా సెడాన్ భారతదేశంలో స్కోడా బ్రాండ్ను మరింతగా పెంచడంలో మరియు విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. దీంతో పాటుగా కస్టమర్ - సెంట్రీసిటీపై లేజర్-షార్ప్ ఫోకస్ ఉంది. దీనిలో నెట్వర్క్ విస్తరణ కీలక పాత్ర పోషిస్తుంది.

అద్భుతమైన ల్యాండ్ మార్క్ ని అందుకున్న వేళ స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెట్రో సాల్క్ మాట్లాడుతూ... "మా ఉత్పత్తి వ్యూహాలు మా వినియోగదారులకు మరింత సన్నిహితంగా, అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. మా 250వ కస్టమర్ టచ్ పాయింట్ అనేది దేశవ్యాప్తంగా మేం చేరుకున్న ఒక మైలురాయి. మేము మా నెట్ వర్క్ ను విస్తరించడం. మరియు మా కస్టమర్లకు యాజమాన్య అనుభవాన్ని మెరుగుపరచడం మరింతగ కొనసాగిస్తాం. ఇది మరింత మంది కస్టమర్లను స్కోడా కుటుంబంలోకి స్వాగతించడం, వారికి మా లో పరకితమైన కారము అందించడం రోకు రూపొందించబడింది. అని అన్నారు.కొనసాగిస్తాం. ఇది మరింత మంది కస్టమర్లను స్కోడా కుటుంబంలోకి స్వాగతించడం, వారికి మార్కెట్లో సురక్షితమైన కార్లను అందించడం కోసం రూపొందించబడింది అని అన్నారు. కర్ణాటకలోని గుల్బర్గాలో సేల్స్ అవుట్లెట్ ప్రారంభోత్సవం ద్వారా 250వ కస్టమర్ టచ్ పాయింట్ ల్యాండ్ మార్క్ చేరుకుంది స్కోడా ఆటో ఇండియా. రాబోయే రోజుల్లో మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించుకుంది. అంతేకాకుండా 2024 చివరి నాటికి 350 కస్టమర్ టచ్ పాయింట్ లను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

స్కోడా ఆటో ఇండియా యొక్క ఇండియా 2.0 ప్రాజెక్ట్ 2018లో భాగంగా మేడ్-ఫర్- ఇండియా అనే కాన్సెప్ట్ రూపొందించింది. దీని ద్వారా MQB-AO-IN ప్లాట్ఫారమ్ ఉత్పత్తిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిద్వారా వారంటీలు, యాజమాన్యం యొక్క తక్కువ ఖర్చులు ప్రారంభమవుతాయి. 0.46 కంటే తక్కువ నుండి మరియు భారతదేశం అంతటా దాని నెట్వర్క్ మరియు సేవల పరిధిని విస్తరించడం కస్టమర్ - సెంట్రిక్ వ్యూహం యొక్క ముఖ్యాంశంగా ఏర్పడింది. కుషాక్ ఇతర రైట్ హ్యాండ్ డ్రైవ్ మరియు GCC దేశాలకు కూడా ఎగుమతి చేయబడుతుంది.

# (మొదటి పేజీ తరువాయిలు)

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం సందర్శించిన కలెక్టర్



నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి రీ-సర్వే, భూ సరిహద్దులు, విస్తీర్ణం విభేదాలు, ఆక్రమణలు, జీవీఎంసీ పరిధిలోని మౌలిక వసతుల కల్పన, మురుగు కాలువల తవ్వకం, ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు, వీధి లైట్ల ఏర్పాటు తదితర సమస్యలపై 79 మంది అర్జీదారులు వినతులు సమర్పించారు. విద్యుత్ బ్యాటరీ సహకారంతో నడిచే ట్రై సైకిల్ కావాలని కోరుతూ అర్జీలు తీసుకొచ్చిన వికలాంగుల వద్దకు కలెక్టరే స్వయంగా బయటకు వెళ్లి వినతులు స్వీకరించారు. వారి సమస్యపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ విద్యుత్ వాహనం సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఏడీని ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఒకటికి రెండు సార్లు పరిశీలించి అధ్యయనం చేయాలని, శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రీ ఓపెన్ కాకుండా చూసుకోవాలని చెప్పారు. రెండు, మూడు శాఖలకు చెందిన సమస్య ఉంటే సమన్వయం చేసుకోవాలని, అవసరమైతే సమస్యను రిష్కరించేందుకు సంయుక్త క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. సానుకూల ధోరణితో వ్యవహరించి ప్రజలు సంతృప్తి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, స్థానిక తహశీల్దార్ శ్యామ్, ఎంపీడీవో అప్పారావు, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళా శిశు సంక్షేమానికి పెద్దపీట వేద్దాం : సీఎం జగన్

పిల్లలను గుర్తించిన వెంటనే, ఆ వివరాలు తీసుకుని మహిళా శిశుసంక్షేమ ద్వారా వారికి పౌష్టికాహారం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఈ విషయంలో వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

ప్రతినెలా కూడా గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయాలని, జీవన శైలిలో మార్పుల కారణంగా వస్తున్న వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, వ్యాయామాలపై క్యాంపులు నిర్వహించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతినెలా ఒకసారి క్యాంపు నిర్వహించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ మంత్రి కె.వి.ఉషశ్రీ చరణ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి, ఆర్థికశాఖ కార్యదర్శి కె.వి.వి.సత్యనారాయణ, ఏపీడీడీసీఎఫ్ ఎండీ అహ్మద్ బాబు, పాఠశాల విద్యాశాఖ (మౌలిక వసతుల కల్పన) కమిషనర్ కాటమనేని భాస్కర్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కమిషనర్ ఎం జానకి, పౌరసరఫరాలశాఖ ఎండీ జి.వీరపాండియన్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జె.నివాస్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### అన్నపూర్ణ అవతారంలో రాజశ్యామల అమ్మవారు

పితృ వాక్యపాలన అనే అంశంపై ప్రవచనం చేసారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విశాఖ శ్రీ శారదాపీఠంలో నిర్వహిస్తున్న కుంకుమార్చనకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై రాజశ్యామల యంత్రాలకు పూజలు చేస్తున్నారు.

**వేదోక్తంగా దేవతార్చన**

పీఠ సంప్రదాయాన్ని అనుసరిస్తూ నిర్వహించే నిత్య పీఠార్చన వేదోక్తంగా సాగింది. ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి భక్తి శ్రద్ధలతో దేవతార్చన నిర్వహించారు. వీర అధిష్టాన దైవాన్ని, అధిష్టాన దైవాన్ని, అనుష్టాన దైవాన్ని, పరమ గురువులను ఆరాధిస్తూ ప్రత్యేకంగా అర్చన చేసారు. అగమర్షణ సూత్రాన్ని అనుసరిస్తూ అభిషేకం నిర్వహించారు. పండితులు సమక, చమకాలను, పురుష సూక్తం, మన్యు సూక్తం, శ్రీ సూక్తం చదువుతుండగా ఆరాధన ప్రక్రియ సాగింది. అర్చన సమయంలో లలిత సహస్ర నామాలను, త్రిశతి, ఖడ్గమాల స్తోత్రాలను పఠించారు. వేద మంత్రోచ్చారణల మధ్య దేవతార్చన చేసారు. దశ హారతులతో అర్చన కార్యక్రమం ముగిసింది.

### విపత్తుల నివారణ పై ప్రత్యేక దృష్టి

కార్యాచరణను చేపడుతూనే వుందన్నారు. ఒకప్పుడు విశాఖపట్నం చిన్న గ్రామంగా ఉండేదని, నేడు 100 స్మార్ట్ సిటీ నగరాలలో విశాఖ పెద్ద నగరంగా అభివృద్ధి చెందిదని తెలిపారు. విశాఖలో 35% శాతం పచ్చదనం తో నిండి ఉందని, దీనిని మరింత పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు జి.వి.ఎం.సి చేపట్టిందని తెలిపారు. విశాఖ నగరం లో హుదూద్, పైలాన్ లాంటి తుఫానులు ఎన్నో విపత్తులు సంభవించాయన్నారు. వాతావరణం మార్పుల కొరకు ప్రభుత్వ కార్యాలయాలు, రిజర్వాయర్ల పైన సోలార్ వ్యవస్థ ఏర్పాటు తోపాటు విద్యుత్ వాహనాల వినియోగం పచ్చదనం పెంపుపై దృష్టి సారిస్తూ ప్రకృతి వైపరీత్యాలను, విపత్తులను అధిగమించవచ్చునని తెలిపారు.

### జగన్ రాక్షస క్రీడకు ముగింపు పలకాలి

ఏం సలహాలు ఇచ్చారో లిఖిత పూర్వకంగా ఇవ్వాలని భువనేశ్వరి ఇటీవల అధికారులకు లేఖ కూడా రాశారు. చంద్రబాబు వైద్య నివేదికను వ్యక్తిగత డాక్టర్లకు పంపిస్తే పాత మందులకు మార్పులు చేర్పులు చేస్తే గానీ పరిస్థితి మారుతుందేమో చూడాలి. వైద్య నివేదికలు ఇవ్వకపోవడానికి కారణం ఏంటి? తప్పుడు కేసులు, తప్పుడు ఆరోపణలతో 40 రోజులుగా చంద్రబాబును జైల్లో పెట్టారు. కేసును ఏదో విధంగా ఆలస్యం చేసి చంద్రబాబును ఇంకా జైల్లో పెట్టాలని చూస్తున్నారు. 40 రోజులుగా ఒక్క ఆధారం కూడా కోర్టులకు చూపించలేదు. ప్రజాస్వామ్యంలో పాలకులు ఉండే విధంగా జగన్ ఉండటం లేదు. ఈ ప్రభుత్వంలో ఎవరికీ స్వేచ్ఛ లేదు. జైల్ల శాఖ డీఐజీ ప్రభుత్వాన్ని మెప్పించేలా మాట్లాడుతున్నారు. పోలీస్ వ్యవస్థలకు కొన్ని విలువలు ఉంటాయి. వాటికి అనుగుణంగా నడుచుకోవాలి. జగన్ వ్యవస్థలను చేతుల్లో పెట్టుకుని పోలీసులను పావులా వాడుకుంటున్నారు. కొందరు చేసే చెడ్డ పనులతో వ్యవస్థలకు చెడ్డపేరు వస్తోంది. డాక్టర్ల నివేదకను వెంటనే కుటుంబ సభ్యులకు ఇవ్వాలి. ఆరోగ్య నివేదిక డాక్టర్లు ఇవ్వకుండా పోలీసులు ఎందుకు ఇస్తున్నారు? అధికారంలోకి వచ్చాక సీఎం కుర్చీనే కాదు బాధ్యతలు కూడా ఉంటాయి. చంద్రబాబు వైద్య నివేదికలు ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యులకు అందించాలి అని డిమాండ్ చేశారు.

కొల్లు రవీంద్ర మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి చూస్తే బాధగా ఉంది. 14 ఏళ్లు సీఎంగా చేసిన వ్యక్తి పట్ల ఇష్టానుసారంగా ప్రభుత్వం వ్యవహరించడం సరికాదు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో కుటుంబ సభ్యులకు కూడా చెప్పరా.? లాయర్ల ములాఖత్ ను కూడా తగ్గిస్తున్నారు. దళితులను చంపిన, శిరోముండనాలు చేసిన వారికి ఇష్టానుసారంగా ములాఖత్‌లకు అవకాశం ఇస్తున్నారు. చట్టాల్లోని లోపాలను వినియోగించుకుని, వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును జైల్లో పెట్టారు. ఈ వికృతానందం ఎన్నో రోజులు ఉండదు. భువనేశ్వరికి సంఘీభావం తెలిపేందుకు వచ్చిన బీసీలను అడ్డుకున్నారు. భువనేశ్వరిని కలిసే హక్కు బీసీలకు లేదా? పోలీసులు ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా? చంద్రబాబును జైల్లో పెట్టిన నాటినుండే వైసీపీ కౌండ్ డౌన్ స్టార్ట్ అయింది. ఒక ఉన్నత వ్యక్తి హెల్త్ బులిటెన్ విడుదల చేయలేదంటే న్యాయవ్యవస్థలు కూడా ఆలోచించాలి. చంద్రబాబుకు ఆరోగ్య పరంగా ఏదన్నా అయితే జగన్ దే బాధ్యత." అని కళావెంకట్రావు, కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప, యార్లగడ్డ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక న్యాయ యాత్రతో వైసీపీని బలోపేతం చేద్దాం : వైవి

ఘనతను చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశములో దిశా నిర్దేశం చేశారు.

రాబోయే ఎన్నికల్లో మరలా మన ఆంధ్రప్రదేశ్‌కు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డే ముఖ్యమంత్రి అయ్యే విధంగా చూడాలని పార్టీ నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వై.వి.సుబ్బారెడ్డికి మద్దతు పలికారు.

## ఇంటింటికీ త్రాగునీరు అందిస్తాం : కలెక్టర్



**విజయనగరం:** జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి హామీ ఇచ్చారు. దీనికి సంబంధించి ఇప్పటికే టెండర్లను పిలవడం జరిగిందని, ఖరారు కాగానే పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఇంటింటికీ త్రాగునీరు సరఫరా చేయాలని, రోడ్లు, కాలువలు మంజూరు చేయాలని, శ్మసానవాటికలకు రోడ్లు వేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని తదితర సమస్యలపై వినతులు ఎక్కువగా వచ్చాయని కలెక్టర్ తెలిపారు.

దత్తిరాజేరు మండలంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖలకు చెందిన వినతులే అధికంగా వచ్చాయి. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన జెకెసి కార్యక్రమానికి జిల్లాకలెక్టర్ నాగలక్ష్మి హాజరై, ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం ఈ కార్యక్రమానికి 69 అర్జీలు రాగా, వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 15, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి 16, నీటిపారుదల శాఖకు 7, గ్రామ సచివాలయాలకు సంబంధించి 5, పంచాయితీరాజ్ శాఖకు 5, విద్యుత్ శాఖకు 4, మిగిలినవి ఇతర శాఖలకు సంబధించిన సమస్యలపై వినతుల అందాయి.

ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, జెడ్పి సిఇఓ కె.రాజ్‌కుమార్, బొబ్బిలి ఆర్‌డిఓ శేషశైలజ, తాశిల్దార్ రమేష్, ఎంపిడిఓ సుబ్రమణ్యం, ఇతర జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.


**విశాఖ సమాచారమ్**

ప్రతులకు, ప్రకటనలకు

సెల్: 9393949345

8247526179



**దక్షిణ మధ్య రైల్వే**

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

బహిరంగ ఈ-టెండరు నోటీస్ నెం. డీఆర్‌ఎం/ పనులు/బిజెడ్‌ఎ/27/2023 తేది. 17.10.2023

భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పని కొరకు ఆయా పనులకు ఎదురుగా సూచించిన తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

1. టెండరు నెం. ఈ-26-సౌత్-బిజెడ్‌ఎ-2023 పని పేరు : ఎబిఎస్ పథకం (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్టు ఐడి : 11.06.53.23.1.55.023 ఆఫ్ 2023-24) క్రింద ఓజిఎల్ మరియు ఎస్‌కెఎం స్టేషన్ భవనములకు ఫ్యాకేడ్లు మరియు సర్క్యులేటింగ్ ఏరియాకు ప్రతిపాదిత అభివృద్ధి పనులు. పూర్తి చేయు కాలము : 09 (తొమ్మిది) టెండరు విలువ: (రూ) 31506349/- ధరావత్తు: (రూ) 307500/- మూసివేయు తేది : 31/10/2023

2. టెండరు నెం. ఈ-14-సెంట్రల్-బిజెడ్‌ఎ-2023 పని పేరు : ఎబిఎస్ పథకం (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్టు ఐడి : 11.06.53.23.1.55.025 ఆఫ్ 2023-24) క్రింద ఏలూరు, తెనాలి, బాపట్ల మరియు చీరాల స్టేషన్ భవనములకు ఫ్యాకేడ్లు మరియు సర్క్యులేటింగ్ ఏరియాకు ప్రతిపాదిత అభివృద్ధి పనులు. పూర్తి చేయు కాలము : 09 (తొమ్మిది) టెండరు విలువ: (రూ) 381166509/- ధరావత్తు: (రూ) 555800/- మూసివేయు తేది : 31/10/2023

3. టెండరు నెం. ఈ-20-నార్త్-బిజెడ్‌ఎ-2023 పని పేరు : ఎబిఎస్ పథకం (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్టు ఐడి : 11.06.53.23.1.55.024 ఆఫ్ 2023-24) క్రింద అనకాపల్లి, యలమంచిలి, తుని, సామర్లకోట, నిడదవోలు, కాకినాడ, టౌన్ మరియు అనపర్తి స్టేషన్ భవనములకు ఫ్యాకేడ్లు మరియు సర్క్యులేటింగ్ ఏరియాకు ప్రతిపాదిత అభివృద్ధి పనులు. పూర్తి చేయు కాలము : 09 (తొమ్మిది) టెండరు విలువ: (రూ) 114479700/- ధరావత్తు: (రూ) 722400/- మూసివేయు తేది : 03/11/2023

4. టెండరు నెం. ఈ-47-ఈస్ట్-బిజెడ్‌ఎ-2023 పని పేరు : ఎబిఎస్ పథకం క్రింద భీమవరం టౌన్ మరియు రాయనపాడు స్టేషన్ భవనములకు ఫ్యాకేడ్లు మరియు సర్క్యులేటింగ్ ఏరియాకు ప్రతిపాదిత అభివృద్ధి పనులు. పూర్తి చేయు కాలము : 09 (తొమ్మిది) టెండరు విలువ: (రూ) 27946567.74/- ధరావత్తు: (రూ) 289700/- మూసివేయు తేది : 31/10/2023

5. టెండరు నెం. ఈపీసీ-01-బ్రిడ్జెస్-బిజెడ్‌ఎ-2023 పని పేరు : బిజెడ్‌ఎ-విఎస్‌కెపి సెక్షన్ యందు జివిఎస్-కెజిఆర్ స్టేషన్ల నడుమ గోదావరి నదిపై గల వంతెన నెం. 248 పై ప్రస్తుతం గల హ్యాంగర్ కేబుల్స్, సప్లై, ఇన్‌స్టలేషన్, స్ట్రెస్సింగ్‌లను తొలగించు 672 నెంబర్లు పెట్రోలియం వ్యాక్స్ గ్రౌటింగ్‌తో కొత్తవి హ్యాంగర్ కేబుల్స్ యాంకర్లు మరియు ఒకవైపు బౌస్ట్రింగ్ ఆర్చ్ మరియు మరొకవైపు పిఎస్‌సి బాక్స్ గర్డర్ పిఎస్‌సి బ్రిడ్జి యొక్క బౌస్ట్రింగ్‌పై ఏర్పాటు చేయుట. పూర్తి చేయు కాలము : 30 (ముప్పై) నెలలు. టెండరు విలువ: (రూ) 714198034/- ధరావత్తు: (రూ) 3721000/- మూసివేయు తేది : 31/10/2023

1) ఔత్సాహిక టెండరుదారులు పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు వరకు ఏవైనా సవరణలు/ మార్పులు చేయబడేవేమో తెలుసుకొనుట కొరకు మా వెబ్‌సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిందిగా సూచించడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్(పనులు), విజయవాడ.

A1599

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.


# ఇవిఎంల తొలిదశ తనిఖీలకు హాజరుకావాలి



**విజయనగరం:** ఇవిఎంలు, వివి ప్యాట్ల తొలిదశ తనిఖీలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తన ఛాంబర్‌లో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. నెల్లిమర్ల సమీపంలోని పాత డ్వామా కార్యాలయంలో ఈ నెల 16 నుంచి తనిఖీ ప్రక్రియ జరుగుతోందని, దీనికి కొన్ని పార్టీల ప్రతినిధులు మాత్రమే హాజరు అవుతున్నారని చెప్పారు. మిగిలిన పార్టీలు కూడా హాజరు కావాలని కోరారు. తనిఖీలకు హాజరుకాని పార్టీల రాష్ట్ర కార్యాలయాలకు, ఎన్నికల కమిషన్‌కు కూడా ఈ విషయాన్ని తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి దశ తనిఖీల ప్రక్రియలో భాగంగా ఈ నెల 17వ తేదీ వరకు 371 బ్యాలట్ యూనిట్లను, 360 కంట్రోల్ యూనిట్లను, 361 వివి ప్యాట్లను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆఖరి రెండు రోజుల్లో 5 శాతం ఇవిఎంలతో మాక్ పోల్‌ను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 1847 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, అసెంబ్లీ ఎన్నికల కోసం 20 శాతం, పార్లమెంటు ఎన్నికల కోసం మరో 20 శాతం ఇవిఎంలను రిజర్వులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా గత వారం రోజుల్లో మొత్తం 753 క్లెయిమ్స్ వచ్చాయని, వీటిలో ఫారమ్-6లు 416, ఫారమ్-7లు 194, ఫారమ్-8లు 143 వచ్చాయని కలెక్టర్ వివరించారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఇఆర్ఓలు వెంకటేశ్వర్రావు, పద్మలత, నూకరాజు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీకాంత్, సిబ్బందితోపాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, పి.పైడిరాజు, దయానంద్, మురళీమోహన్, సోములు తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితుల సైబర్ వలలో పడవద్దు : సైబర్ క్రైం ఇన్స్‌పెక్టర్

సోషల్ మీడియాలో యువతులను టార్గెట్ చేస్తూ, పరిచయం పెంచుకొని ప్రేమ పేరుతో వంచించి వారి పర్సనల్ ఫోటోస్ సేవ్ చేసుకొని తర్వాత డబ్బుల కోసం దౌర్జన్యానికి పాల్పడటానికి అలవాటు పడిన నేరస్తుడిని విశాఖపట్నం పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్ IPS ఆదేశాల మేరకు, DCP-1 శ్రీనివాసరావు IPS, పర్యక్షణలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కె.భవానీ ప్రసాద్, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ముద్దాయిని సాంకేతికత సహాయంతో చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కి పంపించారు. వివరాల్లోకి వెళితే, నగరానికి చెందిన అవివాహిత యువతికి anonymous ఫేక్ ఇంస్టాగ్రామ్ అకౌంటు ద్వారా ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది.తర్వాత మంచి మాటలతో పరిచయం పెంచుకొని ప్రేమ పేరుతో వంచించి యువతికి సంబంధించిన వ్యక్తిగత ఫోటోలను సేకరించాడు. తర్వాత నుంచి నగదు, లేదంటే ఇంట్లో వున్న



బంగారం అయినా తీసుకురమ్మని బలవంతం చేసేవాడు. తేలేదంటే ఫోటోలను పోర్న్ వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసిన న్యూడ్ ఇమేజ్‌తో సదరు యువత యొక్క ముఖాన్ని పిక్సఆర్ట్ యాప్ సహాయంతో మార్ఫింగ్ చేసి ఫోటోస్‌ని యువతికి పంపిస్తూ, ఆమె కుటుంబ సభ్యులందరికీ మార్ఫింగ్ చేసిన ఫోటోస్‌ని పెడతానని బెదిరింపులకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకొని ఒక్కసారిగా షాక్ గురైన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్, సాంకేతికత సహాయంతో సదరు మార్ఫింగ్ ఫోటోస్ పంపించింది, పార్వతీపురం జిల్లా బిత్రపాడు గ్రామానికి చెందిన మిర్యాల నవీన్ (26) అనే యువకుడిగా గుర్తించి, టీంని పార్వతీపురం జిల్లా బిత్రపాడుకి పంపిచ్చారు. సాంకేతిక సహాయంతో చాకచక్యంగా ముద్దాయిని కనిపెట్టి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కి తరలించేలా చేశారు. ముద్దాయి ఇదివరకే నాలుగు పోలీస్ కేసుల్లో జైలుకి వెళ్లి వచ్చాడు. అయినా సరే అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు లేకపోవడం చేత సైబర్ క్రైమ్ పోలీసు వారు మరలా ముద్దాయిని రిమాండ్‌కి పంపించారు.

ఎవరైనా సోషల్ మీడియాలో మహిళలను అగౌరపరిచినా లేదా కించపరిచినా ఉపేక్షించేది లేదని సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ భవాని ప్రసాద్ తెలియపరిచారు.

సైబర్ క్రైమ్ అవేర్నెస్:- యావన్మంది ప్రజానీకానికి సైబర్ క్రైమ్ పోలీసు వారు విజ్ఞప్తి చేసి చెప్తున్న విషయం అందరూ గుర్తుపెట్టుకుని తెలిసిన వారితో పంచుకుని అప్రమత్తంగా ఉండాలి. వారు చెప్పేది ఏమిటంటే - తెలియని వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చినా యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని, అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని, తెలియని లింక్స్ క్లిక్ చేయవద్దని సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కె.భవాని ప్రసాద్ పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cyber-crime.gov.in, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్: 9490617917 కి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.


**శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం**

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

**కార్డోరియం ప్లస్**




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)

9-3-16, పిఠాపురం కోలని,

విశాఖపట్నం- 530003

ఫోన్: 8247526179

Compli

# ప్రతిరోజూ పెరుగు తింటే ఏం జరుగుతుంది



కొందరికీ పెరుగు అంటే ఇష్టం ఉండదు. మరికొందరికీ మొత్తం అన్నం తిన్నాక ఒక్క ముద్ద పెరుగన్నం తిననిదే తృప్తిగా అనిపించదు. నిజానికీ పెరుగు తినడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వాటి వివరాలు చూద్దాం.

**పెరుగులోని పోషకాలు:** రోజూ పెరుగు తీసుకుంటే ఎనన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పెరుగులో ప్రోటీన్స్, కాల్షియం, విటమిన్లు, మినరల్స్ ఇలా శరీరానికి అవసరమైన పోషకాలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ కూడా ఎముకలకి చాలా మంచిది.

**గుండె ఆరోగ్యం:** పెరుగులో కొవ్వు తక్కువగా ఉంటుంది. గుడ్ కొలెస్ట్రాల్ ఉంటుంది. ఇందులోని కొవ్వు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. పెరుగులోని ప్రోటీన్స్ అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. కాబట్టి బరువు కూడా తగ్గుతారు. ఇక ఇందులోని కాల్షియం తలనొప్పి తగ్గిస్తాయి.

**ఎముకల బలానికి:** ముందుగా చెప్పుకున్నట్లుగానే పెరుగులో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఎముకలు, దంతాలకు చాలా మంచిది. అదే విధంగా ఇమ్యూనిటీ పెంచడంలో పెరుగు చాలా మంచిది. పెరుగులోని ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి.

**జీర్ణ సమస్యలు:** కొంతమందికి గుండెల్లో మంట, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి చాలా సమస్యలు వస్తాయి. వీటి కారణంగా చాలా ఇబ్బంది పడతారు. అలాంటి వారు రెగ్యులర్‌గా పెరుగు తింటే సమస్య తగ్గుతుంది. పెరుగులోని ప్రొబయోటిక్స్ జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. ఇది అసిడిటీ, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు దూరమవుతాయి.

**చర్మ ఆరోగ్యం:** పెరుగు తినడం వల్ల వరీర ఆరోగ్యమే కాదు.. చర్మ ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. ఇందులోని ప్రోటీన్స్, విటమిన్లు, మినరల్స్ చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. చర్మం మెరిసేలా చేస్తుంది. కాబట్టి, రెగ్యులర్గా పెరుగు తినడం మంచిది.

**ఇలా తినొద్దు:** అదే విధంగా, పెరుగుని ఫ్రిజ్‌లో పెట్టినప్పటికీ అది ఒకట్రెండు రోజుల కంటే ఎక్కువగా ఉంచి తినొద్దు. దీని వల్ల కొన్నిసార్లు కడుపు నొప్పి వస్తుంది. మీకు అలర్జీ ఉన్నా కూడా తినకూడదు. దీని వల్ల అలర్జీ పెరుగుతుంది. పుల్లని పండ్లతో కలిపి అసలు తినొద్దు.

# హై బిపికి కరివేపాకు వైద్యం



కరివేపాకు భారతీయ వంటకాలలో సాధారణంగా ఉపయోగించే ఒక ప్రసిద్ధ వంటగది పదార్థం. ఆహారానికి రుచి మంచి సువాసనను జోడించడమే కాకుండా, ఈ సాధారణ ఆకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి.

వాటిలో ఒకటి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మరియు అధిక రక్త పోటును తగ్గించడం. కరివేపాకు రక్తపోటుపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని చాలా మందికి తెలియదు. ఈ ఆకులు యాంట హైపెర్టెన్సివ్ లక్షణాలను కలిగి ఉన్నాయని నమ్ముతారు.

అధిక రక్తపోటుతో బాధపడే వారికి కరివేపాకులను ఆహారంలో చేర్చుకోవడం ఎంత మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.

**పొటాషియం అధికంగా ఉంటుంది:** కరివేపాకు పొటాషియం యొక్క మంచి మూలం, ఇది రక్త పోటును నియంత్రించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పొటా షియం సోడియం యొక్క ప్రభావాలను ఎదుర్కోవటానికి సహాయ పడుతుంది.

కరివేపాకు వంటి పొటాషియం-రిచ్ ఫుడ్స్ తీసుకోవడం ద్వారా, మీరు మీ శరీరంలో ఎలక్ట్రోలైట్స్ యొక్క ఆరోగ్యకరమైన బ్యాలెన్స్‌ను నిర్వహించడంలో సహాయపడ వచ్చు, ఇది తక్కువ రక్తపోటుకు దారితీస్తుంది. గుండెను కూడా రక్షిస్తుంది.

**యాంటీఆక్సిడెంట్ లక్షణాలు:** కరివేపాకులో ఫ్లేవనాయిడ్స్ మరియు పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయ పడతాయి. ఇది రక్తనాళాల నష్టం మరియు వాపుకు దోహదం చేస్తుంది, ఈ రెండూ అధిక రక్తపోటుతో సంబంధం కలిగి ఉంటాయి.

**శోథ నిరోధక ప్రభావాలు:** దీర్ఘకాలిక మంట అధిక రక్తపోటుతో ముడిపడి ఉంది. కరివేపాకులో యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు ఉన్నాయి, ఇవి రక్త నాళాలలో మంటను తగ్గించడంలో మరియు పని తీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

**రక్తపోటును తగ్గించడానికి కరివేపాకును ఎలా ఉపయోగించాలి?**

రుచి కోసం కూరలు మరియు సూప్‌లలో తాజా లేదా ఎండిన కరివేపాకులను జోడించండి.

వాటిని అన్నం, వేపుడు, సాంబార్ వంటకాలకు లేదా మాంసాహార వంటకాలకు గార్నిష్‌గా ఉపయోగించండి.

కరివేపాకు టీ తయారు చేయండి లేదా ఎండిన కరివేపాకులను వేడి నీటిలో ఉడికించి ఆ రసాన్ని వడగట్టి తాగండి.

కరివేపాకు చట్నీ చేయడానికి చాలా సులభమైన మరియు రుచికరమైన మార్గం.

పచ్చికరివేపాకును ఎండబెట్టి, ఎండు మిర్చి వెల్లుల్లి, ఉప్పు, కరివేపాకు దోరగా వేయించి పొడి చేసి పెట్టుకుని రెగ్యులర్‌గా అన్నంలో నెయ్యి వేసుకుని తింటే బిపి కంట్రోల్ అవుతుంది.

# ముఖానికి నెయ్యి రాసుకుంటే ఏమౌతుంది



ప్రాచీన కాలం నుంచి భారతీయుల జీవితంలో నెయ్యి ఒక భాగం. భోజనంలో మరియు పూజలలో నెయ్యి భారతీయ జీవన విధానంతో చాలా ముడిపడి ఉంది. ఆయుర్వేదం ప్రకారం, నెయ్యి శరీరాన్ని పోషించే ముఖ్యమైన పదార్థం. ఇది సానుకూల ఆహారంగా పరిగణించబడుతుంది. శరీరంలోని హీట్ ఎలిమెంట్స్ ను బ్యాలెన్స్ చేసే సులువుగా శోషించబడే కొవ్వులలో ఇది ఒకటి.

నెయ్యి మీకు ఆరోగ్య ప్రయోజనాలను మాత్రమే కాకుండా సౌందర్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. మీరు చర్మాన్ని మెరుగుపరచడానికి మరియు చర్మ సమస్యలకు చికిత్స చేయడానికి నెయ్యిని ఉపయోగించవచ్చు. చర్మ సంరక్షణకు నెయ్యి ఎలా ఉపయోగపడుతుందో మరియు దానిని ఎలా ఉపయోగించాలో తెలుసుకోవడానికి ఈ కథనాన్ని చదవండి.

**నల్ల మచ్చలను తొలగిస్తుంది :** మీ కళ్ల కింద నల్లటి వలయాలు మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాయా? అలాంటప్పుడు దానికి నెయ్యి సరైన పరిష్కారం. మీ కంటి కింద ఉండే క్రీమ్‌లు మరియు సీరమ్‌లకు ప్రత్యామ్నాయంగా నెయ్యిని ప్రయత్నించండి. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు కనురెప్పల మీద, కళ్ల కింద నెయ్యి రాయాలి. ఉదయం శుభ్రమైన నీటితో కడగాలి. మీరు కొద్ది రోజుల్లోనే అద్భుతమైన ఫలితాలను చూస్తారు.

**డార్క్ పెదాలకు :** నల్లటి పెదవులు మీ ముఖ సౌందర్యాన్ని పాడు చేస్తున్నాయా? నెయ్యిలో పరిష్కారం ఉంది. మీ చేతివేళ్లపై నెయ్యి చుక్క రాసి పెదవులపై మసాజ్ చేయండి. రాత్రంతా అలాగే వదిలేయండి. మరుసటి రోజు ఉదయం మీ పెదవుల మార్పును మీరు చూడవచ్చు.

**పొడి చర్మం కోసం :** మీరు పొడి చర్మంతో బాధపడుతుంటే, నెయ్యి మిమ్మల్ని రక్షించడానికి సహాయపడుతుంది. మృదువుగా మరియు నునుపైన చర్మం కోసం స్నానం చేసే ముందు కొంచెం నెయ్యి వేడి చేసి మీ శరీరానికి అప్లై చేయండి. ముఖం పొడిబారినట్లయితే నెయ్యి నీటిలో కలిపి చర్మంపై మసాజ్ చేయాలి. 15 నిమిషాల తర్వాత కడిగేయాలి. తక్కువ వినియోగంతో మంచి ఫలితాలు కనిపిస్తాయి.

**డల్ స్కిన్‌కి :** నెయ్యిని ఉపయోగించి డల్ స్కిన్ తొలగించి అందమైన ముఖాన్ని పొందవచ్చు. నీరసమైన మరియు నిర్జీవమైన చర్మాన్ని పునరుద్ధరించడానికి మీ ఫేస్ ప్యాక్‌లో నెయ్యిని ఉపయోగించండి. పాలు, సముద్రపు పిండిలో నెయ్యి కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని మీ ముఖం మరియు మెడకు అప్లై చేసి 20 నిమిషాల తర్వాత కడిగేయండి.

**చందనం + పసుపు + నెయ్యి:** మీ చర్మం చాలా పొడిగా మరియు కఠినమైనదిగా అనిపిస్తే, ఈ మాస్క్ మీకు సహాయం చేస్తుంది. ఈ ముసుగు నిర్జలీకరణ చర్మం కోసం ఒక నివారణ. ఫేస్ మాస్క్ చేయడానికి, కొద్దిగా గంధపు పొడి, పసుపు మరియు నెయ్యి బాగా మిక్స్ చేసి మందపాటి పేస్ట్ లా చేసి మీ ముఖానికి అప్లై చేయండి. కొద్దిసేపటి తర్వాత నీళ్లతో బాగా కడగాలి.

**శెనగ పిండి + నెయ్యి:** ఈ మాస్క్ చర్మాన్ని మృదువుగా మరియు తాజాగా మార్చడంలో సహాయపడుతుంది. మీరు చేయాల్సిందల్లా కొంచెం నెయ్యి మరియు శెనగపిండి లేదా బియ్యం పిండిని తీసుకొని పేస్ట్‌లా కలపండి. ఈ పేస్ట్‌ను మీ ముఖానికి అప్లై చేసి 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి.

**పాలు + నెయ్యి:** ఈ సులభమైన ఫేస్ మాస్క్‌ను సిద్ధం చేయడానికి మీకు కావలసిందల్లా కొన్ని ఎర్ర పప్పులు, పాలు మరియు నెయ్యి. పాలు ఒక అద్భుతమైన క్లెన్సర్ మరియు ముఖాన్ని కాంతివంతంగా మరియు తెల్లగా మార్చడంలో సహాయపడుతుంది. నట్స్ చర్మానికి అద్భుతాలు చేస్తాయి, మృత చర్మ కణాలను తొలగించి, ఛాయను మెరుగు పరుస్తాయి. గింజలను గ్రైండ్ చేసి నెయ్యి, పాలు కలిపి ముఖానికి పట్టించి కాసేపటి తర్వాత కడిగేయాలి.

**తేనె + నెయ్యి:** అనారోగ్యకరమైన జీవనశైలి తరచుగా చర్మం యొక్క అకాల వృద్ధాప్యానికి దారితీస్తుంది. అకాల చర్మం వృద్ధాప్యాన్ని నివారించడానికి, మీరు ఈ ఫేస్ మాస్క్‌ని ఉపయోగించవచ్చు. మీకు కావలసింది పాలు, తేనె మరియు నెయ్యి. ఈ పదార్థాలను కలిపి మీ ముఖానికి అప్లై చేయండి. 25 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్ ముడతలు, మచ్చలు మరియు ఫైన్ లైన్లను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది చర్మ స్థితి స్థాపకతను కూడా మెరుగుపరుస్తుంది.

# ఈ పదార్థాలు వయాగ్రా కంటే అద్భుతం



వైద్యుల ప్రకారం లైంగిక సామర్థ్యం తగ్గడానికి కారణం లైఫ్‌స్టైల్ సరిగ్గా లేకపోవడమే కాకుండా ఆహారపు అలవాట్లు సక్రమంగా లేకపోవడం కూడా. అందుకే ఈ సమస్యకు పరిష్కారం కూడా అందులోనే ఉందంటున్నారు.

ఇటీవలి కాలంలో మనిషి ఎదుర్కొంటున్న వివిధ రకాల అనారోగ్య సమస్యల్లో ఒకటి లైంగిక సామర్థ్యం తగ్గిపోవడం. ఈ సమస్య ఎక్కువగా పురుషుల్లో కన్పిస్తుంటుంది. దీనికి కారణం ఆహారపు అలవాట్లు, జీవనశైలి సరిగ్గా లేకపోవడమే. చాలామంది ఈ సమస్యకు పరిష్కారం కోసం ఆసుపత్రుల చుట్టూ తిరుగుతుంటారు. కానీ కొన్ని రకాల ఆహార పదార్థాల్ని డైట్‌లో చేర్చుకుంటే ఈ సమస్య నుంచి ఉపశమనం పొంద వచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే ప్రకృతిలో లభించే వివిధ రకాల పండ్లు, కూరగాయల్లో లైంగిక సామర్థ్యాన్ని పెంచే గుణాలు పుష్కలంగా ఉన్నాయి.

వీటిలో అతి ముఖ్యమైంది మునక్కాయలు. స్వభావరీత్యా వేడి చేసేవి అయినా ఇందులో పుష్కలంగా ఉండే జింక్ కారణంగా లైంగిక సామర్థ్యం పెరుగుతుంది. ఇక కాల్షియం, ఐరన్ కారణంగా ఎముకలు పటిష్టంగా ఉంటాయి. లైంగిక కోర్కె, టెస్టోస్టిరోన్ స్థాయిని మునక్కాయ పెంచుతుంది. వారానికి 3-4 సార్లు డైట్‌లో ఉండేట్టు చూసుకంటే లైంగిక సామర్థ్యం పెరుగుతుందంటున్నారు.

ఇక రెండవది పొట్లకాయలు. చాలామంది పొట్లకాయను ఇష్టపడరు. కానీ ఇందులో ఉండే ప్రత్యేక ఔషధ గుణాల వల్ల చాలా సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఆయాసం, ఉబ్బసం వంటి సమస్యలు దూరమౌతాయి. ఇక మూడవది పొడుగు ఆనపకాయ లేదా సొరకాయ. ఉప్పు, ధనియాలు, జీలకర్ర పొడితో సొరకాయ కూర కలిపి అన్నంతో తింటే మగవారిలో లైంగిక సమస్యలేమైనా ఉంటే దూరమౌతాయి. అయితే క్రమం తప్పకుండా తినాల్సి ఉంటుంది. కేవలం లైంగిక సమస్యలకే కాకుండా గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. అంతేకాకుండా శరీరంలో వేడి, కఫం తగ్గుతాయి.

ఇక మరో ముఖ్యమైన పదార్థం పచ్చి మిర్చి. వంటల రుచిని పెంచేందుకే కాకుండా శృంగార శక్తి పెంచేందుకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే కాప్సియాసిన్ కారణంగా మర్మాంగాల వద్ద అలజడి ప్రారంభమై శృంగార వాంఛ కలుగుతుంది. మరో ముఖ్యమైన పదార్థం బీట్‌రూట్. డైట్‌లో వారానికి 3 సార్లు ఉండేట్టు చూసుకోవాలి. దీనివల్ల లైంగిక సామర్థ్యం అద్భుతంగా పెరుగుతుంది. క్రమం తప్పకుండా తీసుకుంటే వయాగ్రా కంటే మెరుగ్గా పనిచేస్తుందని అంటారు.

# గోంగూర తింటే ఈ సమస్యలన్నీ దూరం



ఆకుకూర ఆరోగ్యానికి చాలా మంచిది. అందులో ఇప్పుడు గోంగూరని చాలా మంది ఇష్టంగా తింటారు. ఈ ఆకుకూరతో పప్పు, పచ్చడి, గోంగూర రైస్ అంటూ ఎన్నో రకాలు చేసుకుని తింటారు. దీని వల్ల లాభాలు చాలా ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**గోంగూర పచ్చడి ఎలా తయారు చేయాలి?**

**గోంగూరలోని పోషకాలు:** గోంగూరలో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి 1, విటమిన్ బి2 , విటమిన్ బి 9, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, ఐరన్, రైబోఫ్లేవిన్, కెరోటిన్‌లు ఉన్నాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కాబట్టి, వారంలో రెండు సార్లైనా గోంగూర తింటే చాలా మంచిది.

**క్యాన్సర్ ప్రమాదం:** ఇందులోని క్లోరోఫిల్స్ క్యాన్సర్ కణాల పెరుగుదలని కూడా కంట్రోల్ చేస్తాయి. కాబట్టి, ఈ గోంగూరని హ్యాపీగా తినొచ్చు. దీనిని పులిహోరలా చేసి తినొచ్చు, పచ్చడి, పప్పు ఎలా అయినా తినొచ్చు.

**ఎముకల ఆరోగ్యం:** ఇందులో మెగ్నీషియం, ఫాస్పరస్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారుస్తుంది. అంతేకాదు, ఈ గోంగూరని తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది. దీంతో డ్యామేజ్ అయిన హెయిర్ ఆరోగ్యంగా నిగనిగలాడుతుంది.

**బీపి తగ్గడం:** గోంగూరలో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల హైబీపిని తగ్గిస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా తీసుకోవడం మంచిది.

**లివర్ హెల్త్:** గోంగూరలోని అద్భుత గుణాలు లివర్‌లో టాక్సిన్స్ తగ్గించి కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. అదెలా అంటే.. గోంగూరని నీటిని తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీనిని తింటే లివర్ డీటాక్స్ అవుతుంది. చాలా సమస్యలు దూరమవుతాయి.

**రక్తహీనత:** సోడియం, ఫాస్పరస్, క్లోరోఫిల్స్, ఐరన్ ఎక్కువగా ఉంటాయి. బచ్చలికూరలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని మెరుగ్గా చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల ఐరన్ లోపం తగ్గుతుంది. కాబట్టి, రక్తహీనతతో బాధపడేవారు ఈ గోంగూరని హ్యాపీగా తినొచ్చు.

# డయాబెటిస్‌కు చెక్ పెట్టే జామ, కొబ్బరి నీళ్ల మిశ్రమం



జీవితంలో ఒక్కసారి డయాబెటిస్‌కి గురైతే జీవితాంతం మందులు వాడాల్సిందే! ఇప్పటి వరకు ప్రపంచంలో ఎక్కడ దీనికి చికిత్సని లేదు. శరీరంలో ప్లీహ గ్రంథి నుండి తగినంత ఇన్సులిన్‌ను తయారవ్వనపుడు డయాబెటిస్ కలుగుతుంది. దీని కారణంగా రక్తపోటు నియంత్రణలో లేకుండా పోతుంది మరియు కణాలలో నిల్వ చేయబడదు. డయాబెటిస్ వ్యాధిగ్రస్థులు వారి ఆహారపు అలవాట్లపై శ్రద్ధ వహించకపోతే అనేక ఇతర వ్యాధుల బారిన పడే ప్రమాదం పెరుగుతుంది. కావున సరైన డైట్‌ని ఎంచుకొని నిరంతరం ఆ డైట్‌ని అనుసరించడం అవసరం.

**డయాబెటిస్ రోగులు తాగవలసిన డ్రింక్స్ :** కొన్ని స్పెషల్ డ్రింక్ తాగడం వల్ల డయాబెటిస్ కలిగిన వారికి వారి రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల బరువు పెరగడం, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గుతుందని భారతదేశ ప్రముఖ పోషకాహార నిపుణులు నిఖిల్ వాట్స్ తెలిపారు.

**జామకాయ, కొబ్బరి నీళ్ల వల్ల కలిగే లాభాలు :** డయాబెటిస్ ఉన్నవారికి జామకాయ మరియు కొబ్బరి నీళ్లతో ఒక డ్రింక్‌ని తయారు చేయవచ్చు. కాలంతో సంబంధం లేకుండా ఇది ప్రతి కాలంలో ఉపయోగకరం. జామకాయ మరియు కొబ్బరి నీళ్ల వల్ల కలిగే లాభాలు అందరికి తెలిసిందే. కానీ,ఈ రెండిటిని కలిపి చేసే డ్రింక్ డయాబెటిస్ వంటి వ్యాధులపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తుంది.

**డయాబెటిస్ వ్యాధిపై కొబ్బరి నీళ్ల ప్రభావం :** కొబ్బరి నీళ్లలో అధికంగా ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇది శరీరంలో pH స్థాయిని సమతుల్యం చేయటమే కాకుండా జీవక్రియను కూడా మెరుగుపరుస్తుంది. కొబ్బరిలో సహజమైన చక్కరలు లభిస్తాయి, అలాగే కొబ్బరి ఫైబర్ మరియు ప్రోటీన్ యొక్క గొప్ప మూలం. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. దీని కారణంగా చెడు కొలెస్ట్రాల్ కూడా నియంత్రించ బడుతుంది మరియు మధుమేహం వ్యాధి నుండి తాత్కాలికంగా ఉపశమనాన్ని కలిగిస్తుంది కలిగిస్తుంది.

**రక్తపోటుని నియంత్రించే జామ:** జామపండులో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. డయాబెటిక్ వారు తీసుకునే డైట్ లో ఇది తప్పనిసరి. ఇందులో సోడియం, కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. అలాగే పొటాషియం మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. కావున, ఇది రక్తంలో చక్కెర స్థాయిని సులభంగా నియంత్రించడంలో సహాయపడుతుంది.

**జామకాయ - కొబ్బరి నీళ్ల తయారీ:** ముందుగా 2 నుంచి 3 జామపండ్లను తీసుకొని తొక్క తీసి దానిని గ్రైండ్ చేసి వడకట్టి విత్తనాలను వేరు చేయాలి. తర్వాత ఆ జ్యూస్ లో ఒకటి లేదా ఒకటిన్నర కప్పుల కొబ్బరి నీళ్లు పోసి కలిపి అందులో నిమ్మరసం మరియు ఒక చెంచా అల్లం పేస్ట్‌ని కలపాలి. రుచి కోసం అయితే కొన్ని తులసి ఆకులను మెత్తగా దంచి పైన అలంకరించి తీసుకోవాలి.

# నల్ల ద్రాక్ష వలన లాభాలు



శరీరాభివృద్ధికి, ఆరోగ్యంగా ఉండటానికి పండ్లు ఎంతో అవసరం. ఆరోగ్యాన్ని మెరుగుపరిచే వాటిలో నల్ల ద్రాక్ష కూడా ఒకటి. నల్ల ద్రాక్షని తినడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. నల్ల ద్రాక్ష మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ఉపయోగకరం. నల్ల ద్రాక్షలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ పండ్లు రక్తంలో చక్కెరను తగ్గించడంలో మరియు అనేక వ్యాధులను నివారించడంలో కూడా సహాయపడుతుంది.

మన దేశంలో దక్షిణాది రాష్ట్రాల్లో నల్ల ద్రాక్ష ఎక్కువగా కనిపిస్తుంది. ఈ పండ్లు ఎక్కువగా ఫిబ్రవరి నుండి ఏప్రిల్ నెలల మధ్య మార్కెట్‌లలో ఎక్కువగా లభిస్తాయి. నల్ల ద్రాక్షలో ఉండే రెస్వెరాట్రాల్ మరియు క్వెర్సెటిన్ గుండె ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి.

**షుగర్ కంట్రోల్:** నల్ల ద్రాక్ష తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని తెలిసందే. దీన్ని తినడం వల్ల షుగర్ కూడా అదుపులో ఉంటుంది. నల్ల ద్రాక్షలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఈ ఫైబర్‌లు చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా, ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మరియు ఇన్సులిన్ ఉత్పత్తిని కూడా మెరుగు పరుస్తుంది, దీని వల్ల శరీరంలో చక్కెర జీర్ణం అవ్వడం ప్రారంభం అవుతుంది. అంతేకాకుండా చక్కెరని కూడా నియంత్రణలో ఉంచుతుంది. కానీ, నల్ల ద్రాక్షలను ఎక్కువగా తినటం వల్ల రక్తంలో చక్కెరను పెంచుతుంది.

**కంటి చూపులో మెరుగుదల:** డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల కంటి చూపుని మెరుగు పరచడంలో నల్ల ద్రాక్షలు సహాయపడతాయి. ఇటీవల విడుదలైన మీడియా నివేదికల ప్రకారం నల్ల ద్రాక్షలో రెటీనా ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లుటీన్, జియాక్సంతిన్ అనే కెరోటినాయిడ్లు ఉంటాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షించడంలో కూడా సహాయ పడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ కళ్లను లోపలి నుంచి ఆరోగ్యంగా ఉంచడంతో పాటు కంటి చూపును కూడా మెరుగుపరచడంలో సహాయ పడుతుంది.

# 11వ వార్డులో క్షతగాత్రురాలి పరామర్శ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 11వ వార్డ్ ఆరిలోవ టీ ఐ సి పాయింట్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి లోనయిన తేజస్వరి (23)ని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త గౌరవనీయులు ఎంవివి సత్యనారాయణ, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శ్రీనివాస్ పరామర్శించారు. అండగా ఉంటామని అధైర్య పడవద్దు అని ఈ సందర్భంగా ఇరువురు ఆమెకు ఆమె కుటుంబ సభ్యులకు భరోసానిచ్చి ధైర్యం చెప్పారు.

# 22వ వార్డులో పీతల గోవింద్ మార్నింగ్ వాక్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో మద్దిలపాలెం లో గల మొన్న జరిగిన గడపగడప ప్రోగ్రాంలో అక్కడున్న స్థానిక ప్రజలు విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణకి రోడ్డు పైకి పెరిగిన చెట్ల వలన పడుతున్న ఇబ్బందులను గురించి చెప్పడం జరిగింది. అలాగే వాలంటీర్ కమలకి ఫిర్యాదు చేయడం జరిగింది. పీతల గోవింద మార్నింగ్ వాక్‌లో భాగంగా దగ్గరుండి చెట్లను తొలగించే కార్యక్రమాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న స్థానిక ప్రజలు ఎంపీకి, పీతల గోవింద్‌కి ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో మావుళ్లమ్మ వారు



శ్రీ మహాలక్ష్మి అమ్మవారుగా దర్శనమిస్తున్న మావుళ్ళమ్మ

**భీమవరం, (ఆర్ఎన్ఐ):** దసరా నవరాత్రుల సందర్భంగా నాల్గవరోజు బుధవారం భీమవరంలో వేంచేసియున్న శ్రీ మావుళ్లమ్మ వారు శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేలాది మంది భక్తులు ఈరోజు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం లక్ష కుంకుమార్చన, చండి హెూమం, లలితా సహస్రపారాయణం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ రోజు అమ్మవారిని శ్రీ మహాలక్ష్మిదేవిగా యు. దుష్యంతకుమార్, అరుణకుమారి దంపతులు వైభవంగా అలంకారం చేయించారు. ఇలా ఉండగా నవరాత్రి మహెూత్సవాలు వైభవంగా విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు(నాగన్న బాబు ), ఇతర ధర్మకర్తలు, ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ యర్రంశెట్టి భద్రాజీ, వారి సిబ్బంది విశేష కృషి చేస్తున్నారు.

# %అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన శ్రీ కన్యకా పరమేశ్వరి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్దనున్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవీ నవరాత్రి మహెూత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారికి శ్రీ చక్ర అభిషేకాలు నక్షత్ర హారతి, కుంకుమ పూజలు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. శ్రీ వాసవి ప్రార్థన గీత మహిళా సమాజం వారిచే అంబికా విజయం పారాయణం లలితా సహస్రనామ పారాయణం జరిగింది. శ్రీ అమ్మవారి మంగళ వాయిద్యాలతో బేడాసేవ ఆలయ బేడ మండపంలో జరిగింది, శ్రీవాసవి మాత భక్తులకు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న. ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి. కొరుపోలు జగదీశ్వరరావు. కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ పుప్పల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో సమర్థవంతంగా పనిచేసి వైసీపిని విజయతీరాలకు చేర్చాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** త్వరలో రానున్న ఎన్నికల్లో వైఎస్ ఆర్సీపి అన్ని శ్రేణులు సర్వశక్తులు ఒడ్డి సమర్థ వంతంగా పనిచేసి పార్టీని విజయ తీరాలకు చేర్చాలని విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, ఎంపి ఎంవివి సత్యన్నారాయణ కోరారు. బుధవారం నగరంలోని ఎంవిపి కాలని సెక్టర్ 9 అప్పుఘర్ మెయిన్ రోడ్డులో 18వ వార్డు వైసీపి కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమానికి చిరునామాగా మారిన వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. 18వ వార్డులో వున్న సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తూ, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ వార్డులో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల పాలుపంచు కోవడానికి ఇక్కడ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన 18వ వార్డు వైసిపి ఇన్‌చార్జి పుక్కళ్ళ ధన లక్ష్మిశంకర్‌ను ఆయన అభినదించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వార్డు ఇన్‌చార్జి పుక్కళ్ళ ధనలక్ష్మి శంకర్ మాట్లాడుతూ 18వ వార్డు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పనిచేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజక వర్గ వైసిపి ఎన్నికల పరిశీలకులు బాబిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు చెమటోడ్చి పని చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు వైసిపి సీనియర్ నాయకుడు మొల్లి అప్పారావు, 20వ వార్డు వైసిపి సీనియర్ నాయకుడు ముర్వల సురేష్, 22వ వార్డు వైసిపి నాయకుడు పీతల గోవింద్, 9వ వార్డు వైసిపి సీనియర్ నాయకుడు వుమ్మిడి స్వాతి దాస్, 19వ వార్డు వైసిపి సీనియర్ నాయకుడు సూరాడ దాసు, 21వ వార్డు వైసిపి యువ నాయకుడు బంగారి పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 3వ విడత కౌన్సెలింగ్ రద్దు - విద్యార్థులకి తీరని ద్రోహం



**అమరావతి:** రాష్ట్రంలో ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ నిర్వహణపై ప్రభుత్వ ఉదాసీన వైఖరిని నిరసిస్తూ జోన్-3 పరిధిలోని పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బుధవారం మంగళగిరిలోని ఉన్నత విద్యా చైర్మన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఎంసెట్ - 3వ విడుత కౌన్సిలింగ్‌ను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉన్నత విద్యా చైర్మన్ హేమచంద్ర రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ ప్రవేశాలకు సంబంధించి రాష్ట్రం నుంచి ఏటా లక్షలాది మంది ఎంసెట్ రాస్తుంటారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం 3 విడతల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా ఈ ఏడాది అర్థాంతరంగా రెండు కౌన్సెలింగ్ లకే పరిమితం చేయడం బాధాకర మన్నారు. ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేఖ కూడా రాశారని గుర్తు చేశారు. పద్ధతిగా జరగాల్సిన 3వ విడత కౌన్సెలింగ్ రద్దుచేసి విద్యార్థులకి తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. మీకు ఇద్దరు పిల్లలున్నారు. రాష్ట్రంలో ఉన్న పిల్లలందరికీ మేనమామనంటావు. కనీసం తండ్రి మనసుతో ఆలోచించినా మంచి బ్రాంచిలో ఇంజనీరింగ్ చేయాలనే కల్లలైన కలలు పిల్లలు చేతులు కోసుకుంటూ, రక్తాలతో రాస్తున్న లేఖలు చూసైనా మనసు కరగదా? అని సీఎంను ప్రశ్నించారు. తొలి విడతల్లో దూరప్రాంత కాలేజీలో సీట్లు వచ్చిన విద్యార్థులు 3వ విడత కౌన్సెలింగ్ కోసం నిరీక్షిస్తుంటే స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించడం తీరని అన్యాయం చేయడమే అని వ్యాఖ్యానించారు. మంత్రి బొత్స సత్యనారాయణ కౌన్సెలింగ్ డేట్ ఇస్తామని విద్యార్థులకి హామీ ఇచ్చి మోసగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రతీ ఏటా మూడు విడతల కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా ఈ ఏడాది రెండు విడతలకే పరిమితం చేయడం వెనుక ఆంతర్యం ఏంటో ప్రభుత్వం వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్పాట్ అడ్మిషన్లు అయితే ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించక్కర్లేదని, కౌన్సెలింగ్ సీట్లయితే చెల్లించాల్సి వస్తుందనే కుతంత్రంతోనే ఏకంగా 3వ విడత కౌన్సెలింగ్ రద్దు చేయడం అన్యాయమన్నారు. స్పాట్ అడ్మిషన్లు, కన్వీనర్ కోటాలో సీఎస్ఈ సీట్లన్నీ అమ్ముకునేందుకు సర్కారు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందని ఎద్దేవా చేశారు. 3వ విడత కౌన్సెలింగ్ కోసం ఎదురుచూస్తున్న 13 వేలమంది విద్యార్థులు ప్రభుత్వానికి, విద్యామంత్రికి, ఉన్నత విద్యామండలి అధికారులకి చేసుకున్న వినతులు కనీసం పరిగణనలోకి ఎందుకు తీసుకోవడంలేదో అర్థంకావడం లేదన్నారు. అక్రమ కేసులో మమ్మల్ని అరెస్టు చేసేందుకు పెట్టిన శ్రద్ధలో ఒకటో వంతు రాష్ట్ర సమస్యలపై పెట్టి ఉంటే వ్యవస్థలు ఇంత అస్తవ్యస్తంగా తయారయ్యేవి కావన్నారు. సీఎం వైఎస్ జగన్ ఇప్పటికైనా స్పందించి, వెంటనే ఎంసెట్ 3వ కౌన్సెలింగ్ తేదీలు ప్రకటించి, విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో జోన్ -3 కి సంబందించిన టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు ఎం.వంశీ కృష్ణ, కే. హనుమంత రావు, శరత్ బాబు, వినోద్ కుమార్, చరణ్ యాదవ్, జీవన్ కుమార్, విజయ్ కుమార్, మరియు రాష్ట్ర, పార్లమెంట్, అసెంబ్లీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గవరపాలెం కనకదుర్గమ్మ ఆలయానికి పోటెత్తుతున్న భక్తులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గవరపాలెం శతకం పట్టు వద్ద వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు వివిధ అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. పట్టణంలో భవాని మాల ధారణ చేసిన మహిళా భక్తులు ఘటాలతో అమ్మవారి ఆలయానికి వచ్చి తమ మొక్కులను తీర్చుకుంటున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు భోగాపురపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారి కుంకుమ పూజలు, హెూమాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారు బుధవారం అన్నపూర్ణమ్మగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రతిరోజు కూడా అలంకరణను విశాఖకు చెందిన ఉదయగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అమ్మవారికి అవతారాల అలంకరణలు కన్నుల పండువగ జరుగుతున్నాయి. అమ్మవారి రథోత్సవం పట్టణ పురవీధులలో నిత్యం సాగుతోంది. అమ్మవారిని డప్పులతో మంగళ వాయిద్యాలతో అత్యంత ఘనంగా రథోత్సవం ఆలయ నిర్వహకులు ఘనంగా జరుపుతున్నారు. అమ్మవారి రథోత్సవం సందర్భంగా భక్తులు అమ్మవారికి మంగళహారతులు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ నిర్వహకులు కాండ్రేగుల నాయుడు, చైర్మన్ కర్రి సన్యాసి నాయుడు, శ్రీ నూకంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, పాలిమేర శ్రీను, బుద్ధ సంతోష్, ఆళ్ల మధు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి వర్ధంతి కార్యక్రమానికీ నేతలను వెళ్లనీయరా?

## ఇదెక్కడి న్యాయం?

### పార్టీ నేతల నిర్బంధంపై నారా భువనేశ్వరి ఆవేదన

తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలపై పోలీసు నిర్బంధం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. తల్లి వర్ధంతి కార్యక్రమాలకు కూడా వెళ్లనీయకుండా ఒక మాజీ మంత్రిని అడ్డుకోవడం దేశంలో మరెక్కడైనా ఉంటుందా? ఇదేమి చట్టం? ఇదెక్కడి న్యాయం? కొల్లు రవీంద్ర గారి పట్ల ప్రభుత్వం అనుసరించిన వైఖరి నన్ను ఎంతో బాధించింది. వ్యవస్థల నిర్వీర్యం అని చంద్ర బాబు గారు ఎందుకు ఆందోళన వ్యక్తం చేసేవారో ఈ ఘటన చూస్తే అర్థం అవుతోంది. కుటుంబ వ్యవహారాలను, వ్యక్తిగత హక్కులను, సంప్రదాయాలను రాజకీయాలతో ముడి పెట్టవద్దని ఉన్నతాధికారులను కోరుతున్నాను అని ఆమె అన్నారు.

# శ్రీ నూకంబిక ఆలయంలో ఘనంగా చండీయాగం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా పేరుగాంచిన అనకాపల్లి శ్రీ నూకాంబికా అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం బాలాలయంలో మాతృత్రయోరాధన, చండీ హెూమాలలో పాల్గొన్న దంపతులు, భక్తులు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. కుంకుమ పూజ, చండీ యాగంలో పాల్గొన్న ధర్మకర్త పీలా లక్ష్మి శ్రీనివాసరావు, దసరా నవరాత్రులు ఉచిత అన్నదాన విరాళాలు దాతలు జంగాల వెంకట్రావు లక్ష్మి, వెంకట పాటి కామరాజు గుప్త సత్య దంపతులు సహకారంతో అన్నసమారాధనను దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్, పాలక మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన దుర్గాదేవి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** శరన్నవరాత్రుల మహెూత్సవాలు సందర్భంగా నాలుగవ రోజు బుధవారం చోడవరం పాత బస్టాండ్లో వేంచేసియున్న శ్రీ కనక దుర్గా దేవి అమ్మవారు మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి సహస్ర నాణెములు పూజ, హెూమాధి కార్యక్రమాలు నిర్వహించారు. అధికమంది భక్తులు విచ్చేసి అమ్మవారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# సీసీ డ్రైన్ పనులను ప్రారంభించిన ఎంపీపీ సూరిబాబు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో గల రేబాక సచివాలయం పరిధిలో గ్రామ పంచాయతీ నిధుల నుండి సుమారు నాలుగు లక్షల రూపాయలతో సీసీ డ్రైన్ నిర్మాణానికి బుధవారం అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మార్టూరు సన్యాసమ్మ, ఎంపీటీసీ మంత్రి సంతోషం, వైయస్సార్సీపీ నాయకులు మంత్రి సత్తిబాబు, మార్టూరు లక్ష్మణ్, సాయి సచివాలయం కన్వీనర్లు కోన కిషోర్, ఇంటి లక్ష్మణరావు. 4వ వార్డు మెంబర్ పోలవరపు వెంకట్,మంత్రి నాని, కోట సత్తిబాబు, కోట చిన్న, పోలవరపు సింహాచలం గ్రామ కార్యదర్శి, గ్రామ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులతో వరిలో అధిక దిగుబడులు

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలంలో రామారాయుడుపాలెం, యలమంచిలి, కొత్తపాలెం గ్రామాల్లో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ రమణమూర్తి ఆధ్వర్యంలో, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అనకాపల్లి తెగుళ్ళ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్, ప్రాంతీయ కొక్కిరాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ ఏబీయం శిరీష, డి ఆర్ సి అనకాపల్లి అగ్రికల్చర్ ఆఫీసర్ విజేత, వ్యవసాయ ఉప సంచాలకులు రవి ప్రకాష్‌లు కలిసి బుధవారం వరి పొలాలను సందర్శించి వాటికి సంబంధించిన పలు సమస్యలను గుర్తించి తగిన జాగ్రత్తలు, సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పొటాష్ ఎరువు యలమంచిలి, కృష్ణాపురం, ఏటికొప్పాక ఆర్బికేలలో అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు తెలియజేశారు.

కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అభ్యుదయ రైతులతో పాటుగా, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ.ఈ.ఓ దేవుడు, అరుణ, స్వాతి పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద భాదితుడికి అండగా విశాఖ డెయిరీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** బుచ్చయ్యపేట మండలం, కోమళ్ళపూడి పంచాయతీ శివారు కృష్ణానగర్‌లో మాడిసి దేముడుకి చెందిన పశువులపాక అగ్ని ప్రమాదంలో దగ్ధమైనది. ఈ విషయంపై విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్య న్నారాయణ, డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన పదివేల రూపాయలకు చెక్కు జారీ చేశారు. బుధవారం స్థానిక నేతలతో కలసి విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యన్నారాయణ భాదితుడిని పరామర్శించి, పదివేల రూపాయల చెక్కును అందించారు. భాదితుడిగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి భీమా ఎమ్మెల్యే రేసులో పీలవెంకట లక్ష్మి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం విజయనగరం, అనకాపల్లి జిల్లాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా మండల సమన్వయకర్త పీలా వెంకటలక్ష్మి భీమేలి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే రేసులో ఉన్నారని అందిన సమాచారం. ఆయన పేరును ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆమోదిస్తారని విశ్వసనీయ సమాచారం! ఎందుకంటే 2019 ఎన్నికల్లో మైనార్టీ వర్గం నుంచి ఎవరికీ టిక్కెట్ ఇవ్వలేదు! అయితే ఈసారి మైనారిటీ వర్గం నుంచి టిక్కెట్లు పొందడం దాదాపు అసాధ్యంగా మారింది.

## నవదుర్గ ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గాదేవి అమ్మవారి నవరాత్రుల మహోత్సవాలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం జీవీఎంసీ 1వ వార్డు తగరపువలసలో నవదుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి అమ్మవారి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల ధరించిన 600 మంది భవానీలు ఊరేగింపుగా అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించారు. అదే విధంగా భక్తులతో ప్రతీ రోజు ప్రత్యేకమైన పూజలతో, నిత్య అన్నదానంతో ఘనంగా నిర్వహిస్తున్నామని కమిటి సభ్యులు తెలిపారు. దీక్ష చేపట్టే ఈ నవరాత్రులు ఎంతో ప్రత్యేకమైనవి అని నవీరి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు రాజాని ప్రసాద్, రాజు నవీరి, కొయ్య శ్రీనివాస్ రెడ్డి, రిక్క ఈశ్వరావు, ఇండియా నౌ మహేష్, ప్రతాప్, మోహన్, యశ్వంత్, హేమంత్, ప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పథకము పేదలకు వరం: వీసం రామకృష్ణ



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని ఉద్దండపురం గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి డైరెక్టర్ వీసం రామకృష్ణ, పాడగట్ల పాపారావు, ఆ గ్రామ ఎంపీటీసీ బచ్చల రాజు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలోని వివిధ సేవలను అధికారుల తీరు తెన్నులను పరిశీలించారు. గ్రామీణులకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ప్రతి ఇంటిలోనూ వైద్యం అందాలని గ్రామీణులకు ఎంతో అవసరమైనందున మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నంకు, వైస్ ఎంపీపీ వీసం నారాయణరావుకు, సర్పంచ్ పాడగట్ల వెంకటేశ్వర రావుకు, మండల అధికారులకు, నాయకులకు వైద్య సిబ్బంది బిపి తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. మండల పరిషత్ పరిపాలన అధికారి సీతారామరాజు, ఎంపీడీవో శ్రీనివాసరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖవారు, వైద్యులు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గృహ సారధులు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు స్టాల్‌ను ఏర్పాట్లు చేసారు అందులో వివిధ రకాల రుచికరమైన ప్రొడక్ట్సను నాయకులు, అధికారులు పరిశీలించి అభినందనలు తెలిపారు.

## మాస్ మహారాజ రవితేజ ముఖ్య అతిథిగా జీ తెలుగు అందిస్తున్న వినోదాల సంబరం 'దసరా కలిసుందాం రా', ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు!




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విలక్షణమైన కంటెంట్తో ప్రేక్షకులను అలరించే జీ తెలుగు సంప్రదాయం, సంస్కృతిని ప్రతిబింబించే ఉత్సవాలు, వేడుకులను మరింత వినోదంగా మార్చేందుకు ఎప్పుడూ ముందుంటుది. దేవీ నవరాత్రులు సందర్భంగా ఈ దసరా పండుగని కూడా మరింత సంబరంగా మార్చేందుకు సిద్ధమైంది. ప్రముఖ నటీనటులతో సంప్రదాయం, సంస్కృతి ఉట్టిపడేలా ఈ దసరా పండుగకి 'దసరా కలిసుందాం రా' అనే ప్రత్యే కార్యక్రమంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోంది. హృదయాలను హత్తుకునే క్షణాలు, మైమరపించే వినోదం నిండిన 'దసరా కలిసుందాం రా' అక్టోబర్ 22 ఆదివారం, సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!

జీ తెలుగు వేదికగా వెండితెర, బుల్లితెర ప్రముఖ నటీనటులంతా ఒకేచోట చేరి జరుపుకున్న ఈ ఉత్సవం విజయానికి ప్రతీక అయిన విజయదశమి మరింత ప్రత్యేకంగా మారుస్తుంది. మాస్మహారాజ రవితేజ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమం ఆద్యంతం తెలుగు ప్రేక్షకులను అలరించనుంది. కార్యక్రమంలో పాల్గొన్న నటీనటులతోరవితేజ సరదా సంభాషణలు ఆద్యంతం అలరిస్తాయి. అంతేకాదు, ఈ కార్యక్రమానికి అందాల తారలు జయప్రద, రాశి, సంఘవి, ప్రేమ, యమున, ఆమనివంటిప్రముఖనటీమణులుకూడా హాజరై ప్రేక్షకులకు వినోదం పంచేందుకు సిద్ధమయ్యారు.

జీతెలుగునటీనటుల అద్భుతమైన ప్రదర్శనలు, కామెడీ పంచులు, సరదా వాదనలు మీ సాయంత్రాన్ని మరింత సరదాగా మారుస్తాయి. తారలందరూ కలిసి ఆనాటి పాటలు పాడుకుంటూ ఆడే అంత్యాక్షరి అందరి జ్ఞాపకాలను తట్టిలేపుతుందనడంలో సందేహం లేదు. ఇక, ప్రముఖ తారలు ప్రేమ, అషికా పదుకొనే దేవి సినిమాలోని ప్రధానమైన సన్నివేశాలను మరోసారి ప్రేక్షకుల కళ్లకు కట్టినట్టు ప్రదర్శించి అలరిస్తారు. సీనియర్ హీరో సుమన్, జగద్ధాత్రిగా ప్రేక్షకులను అలరిస్తున్న దీప్తి మన్నె పోటాపోటీగా తలపడటం ప్రేక్షకుల్లో ఉత్కంఠ రేపుతుంది.

ఆటపాటలు, అల్లరితో సంప్రదాయం మేళవించిన ఈ సంబరం ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తుంది. సరదా సరదాగా సాగే 'దసరా కలిసుందాం రా' కార్యక్రమాన్ని మీరూ మిస్ కాకుండా చూసేయండి!

'దసరా కలిసుందాం రా' ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, ఈ దసరా పండుగను జీ తెలుగుతో కలిసి మరింత సంబరంగా జరుపుకోండి!

## మెడ్సిస్ పాత్‌ల్యాబ్స్ వంద శాతం వాటా కొనుగోలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఒక పెద్ద పరిణామంలో బెంగళూరుకు చెందిన డయాగ్నోస్టిక్ సర్వీస్ ప్రొవైడర్, మణిపాల్ హెల్త్ మ్యాప్, హైదరాబాద్‌కు చెందిన మెడ్సిస్ పాత్‌ల్యాబ్స్‌లో 100% వాటాను కొనుగోలు చేసింది. తన పేరెంట్ బ్రాండ్ మణిపాల్ ట్రూటెస్ట్ కింద, మణిపాల్ హెల్త్ మ్యాప్ తన ఉనికిని 23 అదనపు కేంద్రాలతో విస్తరించింది. ఇది మొత్తం సంఖ్యను 16 రాష్ట్రాలలో 100o కేంద్రాలకు తీసుకువెళ్లింది. ఇది ప్రధాన ఇంటిగ్రేటెడ్ డయాగ్నొస్టిక్ సేవల బ్రాండ్‌గా తన స్థానాన్ని బలోపేతం చేస్తుంది. మణిపాల్ హెల్త్ మ్యాప్ మెడ్సిస్ పాత్‌లాబ్స్ లో 84% వాటాను ఏప్రిల్ 2022లో రూ. 100 కోట్లు చెల్లించి మొత్తం నగదు లావాదేవీలో కొనుగోలు చేసింది. తన ఇటీవలి లావాదేవీలో ఇది మిగిలిన 16% వాటాను కూడా దక్కించుకుంది.

హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయం ఉన్న మెడ్సిస్ పాత్‌లాబ్స్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 23 ప్రయోగశాలలను కలిగి ఉంది. హైదరాబాద్‌లోని కేంద్ర ప్రయోగశాల NABL గుర్తింపును కలిగి ఉంది. మాలిక్యులర్, సైటోజెనెటిక్స్, హిస్టోపాథాలజీ, మైక్రోబయాలజీలో ప్రత్యేకతను కలిగి ఉంది. మిగిలిన ల్యాబ్‌లు బయోకెమిస్ట్రీ, హెమటాలజీ, ఇమ్యునాలజీ పరీక్షల కోసం సమగ్ర సేవలను అందిస్తాయి.

మణిపాల్ హెల్త్ మ్యాప్ తన అత్యాధునిక సాంకేతికత, సరసమైన ప్రాప్యత, తన అన్ని కేంద్రాలలో అత్యాధునిక క్లినికల్ ఫలితాలను అందించడానికి ప్రసిద్ధి చెందింది.

మణిపాల్ హెల్త్ మ్యాప్ ఇంటిగ్రేటెడ్ డయాగ్నోస్టిక్ సెంటర్‌లు సమగ్రమైన రోగనిర్ధారణ సేవలను అందిస్తాయి. ఇక్కడ ఎవరైనా రక్త పరీక్షలు, ఎక్స్-రేలు లేదా MRI స్కాన్‌ల వంటి వివిధ రకాల పరీక్షలు, స్కాన్‌లను పొంద వచ్చు. ఇది రోగులకు సౌకర్యవంతంగా ఉంటుంది. వైద్యులు మీ ఆరోగ్యం గురించి పూర్తి చిత్రాన్ని పొందడంలో సహాయపడుతుంది.

## క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపిన పండుగాయల రత్నాకర్



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** నార్త్ అమెరికాలో ఏపీ ప్రభుత్వ ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రత్నాకర్, తన పదవీకాలాన్ని నాలుగోసారి పొడిగించడంతో ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

## జగన్ పాదయాత్రలో ఆటో కార్మికులకు యిచ్చిన హామీ అమలు చేయాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల సమయంలో ఆటోకార్మికులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాదయాత్రలో యిచ్చిన హామీలు అములు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్, వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. బుధవారం సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరుకు స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం నుండి ఆటో కార్మికులు ర్యాలీగా బయలుదేరి నెహ్రూ చౌక్ మీదగా ఆర్. డి. వో కార్యాలయం చేరి ధర్నా నిర్వహించి ఆర్. డి.వో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోకార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికులకు గుదిబండగా మారిన జీవో 21, 31లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం వాహన మిత్ర పథకం ద్వారా 2 లక్షల మందికి మాత్రమే 10 వేల రూపాయలు ఇచ్చి 8 లక్షల మందిని మోసం చేస్తున్నారని విమర్శించారు.

వాహనమిత్ర పేరుతో రూపాయి ఇచ్చి పలు రకాలుగా వేలాది రూపాయలు గుంజుకుంటున్నారని విమర్శించారు. నిరుద్యోగుల ఉపాధికి మార్గంగా ఉన్న ఆటో రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలని కోరారు.

ఆటో, కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, బీమా వంటి అన్ని వసతులు కల్పించి కార్మికుల జీవితానికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం కో. కన్వీనర్ కోరిబిల్లి జగదీష్ మాట్లాడుతూ ఆటో కార్మికులు సమస్యలు పరిష్కారం చేయకుంటే

సీఎం కార్యాలయం ముట్టడికి కార్మికులు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వై. ఎన్. భద్రం, ఆటో కార్మికులు ఒమ్మి సైదులు, పెద్దిరెడ్ల నాగేశ్వరరావు, బోడి. రాజు, గోపాల్ రావు, బోయిన. శ్రీను, గంగాధర్, ప్రసాద్ పాల్గొన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, నాయకులు కోరిబిల్లి శంకర్‌రావు, టి. వెంకటేశ్వర్లు, శ్రీరామ దాసు, అబ్బులు పాల్గొన్నారు.

## రాయలసీమను ఎడారిగా తయారుచేస్తున్న జగన్: భూమిరెడ్డి



సాగునీటి రంగంలో జగన్‌రెడ్డి అనురిస్తున్న అస్తవ్యస్త విధానాలు, అనాలోచిత నిర్ణయాలతో రాయలసీమ ప్రాంతం శాశ్వత ఎడారిగా మారబో తోందని, ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత కృష్ణానదీ జలాలను ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీల చొప్పున కేటాయించారని, దాని ప్రకారమే ఇన్నాళ్లుగా ఉభయ తెలుగు రాష్ట్రాలు నీటిని వినియోగించుకున్నాయని, కానీ తాజాగా తెలంగాణ ప్రభుత్వం నీటికేటాయింపులపై కొత్త వాదన చేయడంతో, కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి కృష్ణా జలాల కేటాయింపుల్ని పున: పరిశీలన చేయాల్సిందిగా బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్‌ను ఆదేశించిందని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి తెలిపారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే మీకోసం.

"తెలంగాణ వాదనపై కేంద్రం స్పందించి, కృష్ణా జలాల వినియోగంపై పున:సమీక్ష చేయాలని బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్‌ను ఆదేశించినా, జగన్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్టు వ్యవహరించడం దేనికి సంకేతం? కేంద్ర నిర్ణయంతో కృష్ణాజలాలనే నమ్ముకున్న రాయలసీమ ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నా, తనకు రాజకీయ జన్మనిచ్చిన ప్రాంతం మొత్తం ఎడారిగా మారే పరిస్థితులున్నా ముఖ్యమంత్రి మౌనంగా ఉండటాన్ని ఏమనాలి? ప్రతిపక్షనేత చంద్రబాబుని అక్రమకేసులతో వేధించడంపై పెడుతున్న శ్రద్ధలో సగం కూడా, ముఖ్యమంత్రి సొంతప్రాంత సాగునీటి ప్రయోజనాలపై పెట్టడం లేదు.

తెలంగాణ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణానికి కేంద్రప్రభుత్వం నుంచి 6 రకాల అనుమతులు పొందేవరకు జగన్ నిద్రపోయాడు.

తెలంగాణ రాష్ట్రం అనుమతులు లేకుండా కృష్ణానదిపై నిర్మించిన ప్రాజెక్టులపై ఏనాడు జగన్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదు? పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణా న్ని తెలంగాణ ప్రభుత్వం శరవేగంగా కొనసాగిస్తోంది. ఆ పథకంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యున ల్ అభ్యంతరాలు లేవనెత్తినా తెలంగాణ సర్కార్ నిర్మాణ పనులు ఆపలేదు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యు నల్ లో స్టే ఉన్నాకూడా కేవలం కేంద్రప్రభుత్వ మద్దతుతోనే తెలంగాణ సర్కార్ ఆ పథకానికి సంబంధించి 6 రకాల అనుమతులు సాధించింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తయితే, కృష్ణాజలాల్లో రాయలసీమకు తీవ్ర నష్టం జరుగు తుంది. ఇదంతా తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి నిద్రపోయాడు తప్ప, ఏనాడూ కేంద్రప్రభుత్వం వద్ద తన వాదన చెప్పే ప్రయత్నం చేయలేదు. కనీసం తెలంగాణ ప్రభుత్వంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు కూడా చేయలేదు. ఇదంతా గమనిస్తే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని జగన్మోహన్ రెడ్డి స్వాగతిస్తున్నట్టే కనిపిస్తోంది. తన స్వ ప్రయోజనాలకోసం తెలంగాణ ప్రభుత్వంతో అంటకాగుతున్న జగన్, ఏకంగా సీమ కే తీరని ద్రోహం చేయడానికి సిద్ధమయ్యాడు. కేంద్రం కృష్ణాజలాల వినియోగంపై పున: సమీక్ష చేయాలన్నప్పుడు అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయమని అడగలేని దుస్థితిలో జగన్ ఉండటం సిగ్గుచేటు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణంతో పాటు, శ్రీశైలం ప్రాజెక్ట్ లో తమ వాటాగా తెలంగాణ సర్కార్ ఇష్టానుసారం విద్యుదుత్పత్తి చేస్తూ, పరిమితికి మించి నీటిని దుర్వినియోగం చేస్తున్నా ఏపీ ప్రభుత్వం స్పందించ లేదు. నీటి వినియోగంలో తెలంగాణ అనుసరిస్తున్న నియంత్రత్వ విధానాలపై గతంలోనే సుప్రీంకోర్టులో ఉన్న కేసుల విచారణలో జగన్ ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోలేదు? పేరు ప్రఖ్యాతులు ఉన్న న్యాయవాదుల్ని నియమించి, ఏపీ వాదనలను సమర్థవంతంగా న్యాయస్థానాల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం నాలుగున్నరేళ్లలో జగన్మోహన్ రెడ్డి ఎందుకు చేయలేదు? కృష్ణాజలాల విషయంలో ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మెతకవైఖరితో అటు రాయల సీమకు, ఇటు కృష్ణాడెల్టాకు, గుంటూరు పల్నాడు జిల్లాల్లోని చివరి ఆయకట్టు భూము లకు నీరందే పరిస్థితి లేకపోయినా ముఖ్యమంత్రిలో కించిత్ కూడా చలనం లేకపోవడం బాధాకరం.

అలానే కర్ణాటక ప్రభుత్వం గతంలో తుంగభద్ర నదిపై అప్పర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినప్పుడు కూడా ఏపీ ప్రభుత్వం అభ్యంతరాలు తెలపలేదు. ఆ ప్రాజెక్ట్ ను నేడు జాతీయ ప్రాజెక్ట్ గా ప్రకటించిన కేంద్రప్రభుత్వం, రూ.5,339కోట్ల నిధులు విడుదల చేయడానికి సిద్ధమైంది. అప్పర్ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తైతే, రాయలసీమకు తాగునీరు కూడా అందదు. ఇంత దారుణం జరుగుతున్నా కూడా జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం ఏనాడూ కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడింది లేదు.. కేంద్రం దృష్టికి సమస్యను తీసుకెళ్లిం ది లేదు.

బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ కృష్ణాజలాలపై పున:సమీక్ష చేస్తే రాష్ట్రం 100టీఎంసీల కృష్ణా నీటిని కోల్పోతుంది. దానివల్ల తీవ్రంగ నష్టపోయేది రాయలసీమే.

సాగునీటి కేటాయింపులు ఒకసారి జరిగాక వాటిపై మరలా పున:సమీక్షలు చేయడం అంటే అది నిజంగా ఏదోఒక ప్రాంతానికో, రాష్ట్రానికో అన్యాయం చేయడమే అవుతుంది. కృష్ణా ఆయకట్టు రైతాంగం ప్రయోజనాలు, ఏపీకి న్యాయంగా దక్కాల్సిన కృష్ణా జలాల పై ముఖ్యమంత్రి తక్షణమే నోరు విప్పాలని డిమాండ్ చేస్తున్నాం. బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ పున:సమీక్ష చేస్తే, కృష్ణాజలాల్లో ఏపీకి ఇప్పుడున్న 512 టీఎంసీల్లో దాదాపు 100టీఎంసీలు తగ్గే అవకాశముంది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి జరిగే నష్టం వర్ణనాతీతం. వాస్తవాలు తెలిసీ జగన్ మౌనంగా ఉండటం.. తెలిసితెలిసీ రైతులకు తీరని ద్రోహం చేయడం నిజంగా క్షమించరాని నేరం. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపినా కూడా జగన్మోహన్ రెడ్డికి అన్నంపెట్టేవారిపై కనికరం లేకపోవడం విచారకరం. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యల్లో జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులే ముందు వరసలో నిలిచింది. తన నియోజకవర్గం రైతులకు నాలుగున్న రేళ్లలో జగన్ చేసింది శూన్యమని అక్కడ నమోదైన రైతుఆత్మహత్యలే చెబుతున్నాయి.

రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని మాయమాటలు చెప్పిన జగన్, తన స్వప్రయోజనాల కోసం తనకు తన తండ్రికి రాజకీయ జీవితమిచ్చిన సీమను శాశ్వతఎడారిగా మార్చేందుకు సిద్ధమయ్యాడు.

టీడీపీ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం గతంలో అమలుచేసిన అనేక పథకాల్ని, సబ్సిడీలను జగన్మోహన్ రెడ్డి పూర్తిగా తీసేశాడు. పంటలబీమా, ఇన్ పుట్ సబ్సిడీకి మంగళం పాడటంతో రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. చంద్రబాబు ప్రభుత్వం గతంలో రాయలసీమ రైతులకు కృష్ణాజలాలు అందించి, ఆప్రాంతంలోని చెరువుల్ని నింపి, సీమలో పంటల రక్షణకోసం డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతిని అమలుచేశాడు. తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండి, ఉత్పత్తి పెరిగేలా చేయడంతో చంద్రబాబు హాయంలో సీమ రైతాంగం, వ్యవసాయం కళకళలాడింది. రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి, కనీసం రాయలసీమ ఎత్తిపోతల పథకంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఉన్న స్టేను ఎత్తేయించే ప్రయత్నం కూడా చేయలేదు. రాయలసీమపై, ఆ ప్రాంత ప్రజలపై జగన్మోహన్ రెడ్డికి ఎలాంటి ప్రేమాభిమానాలు లేవు కాబట్టే, ఆ ప్రాంతాన్ని పూర్తిగా ఎడారిగా మార్చడా నికి సిద్ధమయ్యాడు. తనకు, తనతండ్రికి రాజకీయ జీవితం ఇచ్చిన రాయలసీమ ప్రాంతం కోసం జగన్మోహన్ రెడ్డి తక్షణమే స్పందించాలి. కృష్ణాజలాల్లో ఏపీకి, సీమకు దక్కాల్సిన నీటి కేటాయింపులపై ప్రభుత్వం తరుపున సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నాం. బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ తక్ష ణమే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేలా జగన్ కేంద్రంతో మాట్లాడాలి. రాయలసీమ బాగుకోసం జగన్ ఒకడుగు వేస్తే, టీడీపీ రెండు అడుగులు వేయడానికి సిద్ధంగా ఉంది. భవిష్యత్ తరాలను నాశనంచేసే దుర్మార్గపు చర్యలకు జగన్ స్వస్తి చెప్పకపోతే, అతని రాజకీయ జీవితం శాశ్వతం ముగిసిపోతుంది. తెలంగాణ ప్రయోజ నాలకోసం రాష్ట్రాన్ని నాశనం చేయడానికి సిద్ధమైన జగన్ రెడ్డికి ప్రజలు ఎన్నికల్లో కోలుకోలేని విధంగా బుద్ధి చెబుతారు." అని రామ్‌గోపాల్ రెడ్డి హెచ్చరించారు.

# వ్యర్థాల నిర్వహణతో పర్యావరణ రక్షణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వ్యర్థాల నిర్వహణతో మాత్రమే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని కాలుష్య యంత్రణ సంస్థ (పిసిబి) చైర్మన్ సమీర్ శర్మ చెప్పారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రసాయనిక, ఆసుపత్రి వ్యర్థాల నిర్వహణ పూర్తి అవగాహనతో చేపట్టాలన్నారు. ఘన, ద్రవ, రసాయన, ప్లాస్టిక్ వ్యర్థాలను మొదట్లోనే వేరు చేయాలని, ఆసుపత్రులు, లేబరేటరీల వ్యర్థాలను వేరు చేయడంలో జాగ్రత్త వహించాలన్నారు. సీసాలు, చిరంజీలు, రసాయన బ్యాగులు, ప్లాస్టిక్‌లను విడదీసి వాటిలో ఉన్న ప్రమాదకర రసాయనాలను ధ్వంసం చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వ్యర్థాలను విడదీసే ప్రదేశాలైన ఆసుపత్రులు మందులు షాపులు లేబరేటరీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ జిల్లాలో వ్యర్థాల నిర్వహణ ఏ విధంగా జరుగుతున్నది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో వ్యర్థాల నిర్వహణను గూర్చి డిఎంహెచ్వో డాక్టర్ ఏ హేమంత్ తెలియజేశారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ భిస్మరణ్ రాజ్, పిసీబీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అనకాపల్లి కలెక్టరేట్‌కు వచ్చిన ముఖ్యమంత్రి సీఈవో, కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ సమీర్ శర్మకు జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తదితరులు స్వాగతం పలికారు. కలెక్టర్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఆయనకు కలెక్టరేట్లోని విభాగాలను వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ చూపించారు.

అనంతరం సమీర్ శర్మ అచ్యుతాపురం మండలం ఇరువాడ గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పరీక్షలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం వలన తమకు జరిగే మేలును గూర్చి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

# అట్టహాసంగా గో గ్రీన్... గో ఎలక్ట్రిక్ క్యాంపెయిన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శబ్ద, వాతావరణ కాలుష్యం నివారించడంతో పాటు అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ వాహనాలను ఉపయోగించుకోవచ్చని ఆర్ డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి శివప్రసాద్ అన్నారు. బుధవారం ఉదయం జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని "గో గ్రీన్.... గో ఎలక్ట్రిక్ క్యాంపెయిన్" ను టి.శివప్రసాద్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఇంధనశాఖ ఆదేశాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్దిష్ట లక్ష్యాలతో గో గ్రీన్.... గో ఎలక్ట్రిక్ కోసం లైఫ్ మిషన్ ప్రోగ్రామ్ల ప్రమోషన్ ప్రచారంలో భాగంగా ఎలక్ట్రిక్ స్కూటర్, ఎలక్ట్రిక్ ఆటో, ఎలక్ట్రిక్ ఫోర్ వీలర్స్ వెహికల్స్‌తో అవేర్నెస్ క్యాంపెయిన్ నిర్వహిస్తోందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు మద్దతు ఇచ్చే కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయడం, భవిష్యత్ తరాలకు ఒక ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడానికి సహాయపడతాయని అన్నారు.

నెడ్ కాప్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం వి కే రాజు మాట్లాడుతూ విద్యుత్ వాహనాలు వాడటం వలన పర్యావరణం కాపాడవచ్చు అని తద్వారా శ్వాసకోస వ్యాధులు నివారించుచున్నని విద్యుత్ వాహనాలు వాడటం వలన రవాణా ఖర్చులు విదేశీ మారక రవి అని ఆదా చేయవచ్చని, పెట్రోల్ దిగుబడులను, శబ్దకాలుష్యాన్ని నివారించవచ్చని విద్యుత్ వాహనాలు వాడటం వలన ఇంధనం పొదుపు చేసి దేశ ప్రగతికి తోడ్పడవచ్చన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇ ఎం ఐ పద్ధతిలో సులభ వాయిదాలపై వాహనాలను అందజేస్తున్నట్లు తెలిపారు.

అనంతరం గో ఎలక్ట్రిక్... గో గ్రీన్... కోసం లైఫ్ మిషన్ ప్రోగ్రామ్ల ప్రమోషన్ ప్రచారంలో భాగంగా వివిధ సంస్థల ఎలక్ట్రిక్ స్కూటర్, ఎలక్ట్రిక్ ఆటో,ఎలక్ట్రిక్ ఫోర్ వీలర్స్ లైవ్ డెమోతో అవేర్నెస్ క్యాంపెయిన్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఎన్ అప్పారావు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ సిహెచ్ పవన్ కుమార్,నెడ్ కాప్ సిబ్బంది మరియు జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నాయకులపై వైకాపా కక్షపూరిత ధోరణి సరికాదు



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** రాజకీయ ఓనమాలు నేర్పిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుని పై వైకాపా ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో అరెస్టు చేయించడమే గాక గడచిన 39 రోజులుగా రిమాండ్ ఖైదీగా ఉంచడం వైకాపా నిరంకుశ, నియంతృత్వ విధానాలకు నిదర్శనమని తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి అన్నారు. మండలంలోని మారుమూల పంచాయతీ అయిన అంజలి శనివారం పంచాయతీ బూజులకోట గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్ర రావు ఆధ్వర్యంలో 'బాబుతో నేను' అనే రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ తెదేపా ఆవిర్భావానికి పూర్వం రాజకీయ పరిపక్వత లేని ఎంతోమందికి రాజకీయ భిక్ష పెట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. అటువంటి పార్టీలో ఎంతోమంది రాజకీయంగా ఎదిగారన్నారు.

ఆనాటి పరిస్థితుల దృష్ట్యా తెదేపా వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని తీసుకువచ్చిన ఘనత తెదేపాదన్నారు. 40 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో తెదేపా ఎన్నో మైళ్ళు రాళ్లను అధిగమించి, ఆటుపోట్లను తట్టుకొని నిలబడిందన్నారు. అటువంటి పార్టీలో 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించి, జాతీయ నాయకునిగా ఉన్న చంద్రబాబు నాయుడును వైకాపా ప్రభుత్వం కక్షపూరితంగా అరెస్టు చేయించడం దుర్మార్గమైన చర్య అన్నారు.

రాబోవు ఎన్నికలలో వైకాపాకు ప్రజలు రాజకీయ సమాధి కట్టడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా ఆ పంచాయతీలోని సుమారు వందమంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# ఈ ముహూర్తానికైనా జగనన్న వస్తాడా?



**ప్రత్యేక ప్రతినిధి :** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విశాఖ రావడానికి ముహూర్తం ఖరారైందని తెలిసింది. డిసెంబర్ 7వ తేదీన విశాఖ క్యాంప్ ఆఫీసులోకి ప్రవేశిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే మూడు రాజధానుల అంశం తెర మీదకు వచ్చినప్పటి నుంచి జగన్ విశాఖలో కాపురం ఎప్పుడు పెడతారా? అంటూ వైసీపీ శ్రేణులు ఎదురు చూస్తూనే వున్నాయి. అందుకు తగ్గట్టుగానే ఎప్పటికప్పుడు జగన్ రాక వాయిదా పడుతూనే వస్తోంది. దసరా సందర్భంగా విశాఖ క్యాంప్ ఆఫీసు ప్రారంభం అయిపోతుందనే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే పనులు పూర్తి కాక పోవడం వల్ల ఈసారి కూడా జగన్ రాక వాయిదా పడింది. అయితే రాజధానికి సంబంధించి రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీరుపై ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై డిసెంబర్ నెలలోనే రాష్ట్ర ప్రభుత్వం వాదనలను సుప్రీం కోర్టు వినబోతోంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 7న విశాఖ రావాలని జగన్ నిర్ణయించుకోవడంపై సందేహాలు తీరలేదని అధికారులలో పెరుగుతున్న డోలాయమానం చూస్తుంటే అర్థమౌతోంది.

# అమ్మ ఔన్నత్యాన్ని చాటిన ఇతిహాసం 'నాటిక'



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇక్కడ శ్రీ గౌరీ సేవా సంఘం మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల నాటకోత్సవ లలో భాగంగా మంగళవారం రాత్రి విజయవాడ మైత్రి కళా నిలయం వారు ప్రదర్శించిన ఇతిహాసం నాటిక ఆద్యంతం ప్రేక్షకుల హృదయాలను చూరగొంది. స్నిగ్ధ రచన, టీవీ పురుషోత్తం దర్శకత్వంలో సాగిన ఈ నాటిక లోని సన్నివేశాలు ప్రేక్షకుల హృదయాలను కదిలించాయి. నాటిక సారాంశం సహనంలో భూమి కంటే గొప్పది, ప్రేమను పంచడంలో ప్రకృతి కంటే బలవంతరమైనది, కష్టంలో ఓదార్చే నిలవడంలో అమృతమూర్తి అమ్మ. ఎంతటి మహాత్ముడైనా, కోటీశ్వరుడైనా అమ్మకు కొడుకుగా జన్మించాలి. అమ్మ ప్రేమానురాగాలు అనుభవించాలి. అమ్మ లేని బిడ్డలు అభాగ్యులు, అమ్మ పిల్లల తప్పులను మోస్తుంది. వాళ్ల చూపించే విరక్తిని మోస్తుంది. ప్రేమని పంచుతుందే తప్ప వ్యతిరేకతను చూపించదు. అలాంటి తల్లిని మనం ప్రేమిస్తున్నామా? ఆదరిస్తున్నామా? గౌరవిస్తున్నామా? రామాయణ, భారత గ్రంథాలను ఇతిహాసాలుగా మన గౌరవిస్తున్నాం. ఆ ఇతిహాసాలు చరిత్రకారులకు జన్మనిచ్చిన అమ్మ చరిత్ర ఈ ఇతిహాసం. మనిషి జన్మకు అర్థం పరమార్థం అయినా అమ్మ చరితే ఈ ఇతిహాసం నాటిక. నాటికలో తల్లి పాత్రధారని రత్నకుమారి తన కొడుకు కోడలు ఇంటి నుండి గెంటివేసిన తర్వాత తిరిగి వచ్చినప్పుడు చెప్పిన డైలాగులు ప్రేక్షకులను కంటతడి పెట్టించాయి. ఆమె తల్లి గురించి తల్లి ఔన్నత్యం గురించి చెప్పిన ప్రతి డైలాగు ప్రేక్షకుల కరతాల ధ్వనులతో ఆవరణ అంతా మారుమోగింది. మిగతా పాత్రధారులు నాటిక రక్తి కట్టించేందుకు పాత్రోచితంగా నటించి మెప్పించారు. పాత్రధారులను ఆలయ కమిటీ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు, రిటైర్డ్ ఎస్ఐ సత్యనారాయణ సత్కరించారు. కార్యక్రమంలో కేఎం నాయుడు, మల్ల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385

# విశాలాక్షినగర్ ప్రజలకు చేరువలో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సవేరా హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ నేడు విశాలాక్షినగర్‌లో కొత్త షోరూమ్‌ను ప్రారంభిస్తోంది. ఈ ప్రారంభోత్స వానికి స్థానికులను సాదరంగా ఆహ్వానిస్తోంది. ముఖ్య అతిథిగా మహేష్‌రామ్ జనరల్ మేనేజర్, హెచ్‌పీసీఎల్ సౌత్ సెంట్రల్ జోన్ విచ్చేస్తున్నారని షోరూం వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఎ.సుందరవదన్, డిజిఎం విశాఖ ఎల్‌పిజి, ఆర్‌ఓ సి. మురళీ కృష్ణ, డిజిఎం-సేల్స్, సౌత్ సెంట్రల్ ఎల్‌పీజీ జోన్. వి.పవన్ కుమార్ సీనియర్ ఏరియా సేల్స్ మేనేజర్, హెచ్‌పీసీఎల్ విశాఖ ఎల్‌పీజీ ఆర్‌ఓలను అతిథులను కలిగి ఉన్నందుకు తాము సంతోషిస్తున్నామన్నారు. హెచ్‌పీసీఎల్ ఈ ప్రత్యేక సందర్భం కోసం తమతో చేరుతోందని వారు హర్షాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి స్థానికులు వచ్చి విజయాన్ని చేకూర్చాలని వారు కోరారు.

# మిక్కీస్ ప్లే ల్యాండ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ, మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్థానిక ఎండాడ వద్ద శ్రీనివాస్ నగర్లో ఏర్పాటు చేసిన మిక్కీస్ ప్లే ల్యాండ్‌ను బుధవారం విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభించారు. అధునాతన వస్తువులతో కూడిన మిక్కీస్ ప్లే ల్యాండ్ బాల బాలికలకు, చిన్నారులకు ఎంతో దోదపడుతుందని ఈ సందర్భంగా ఇరువురు తెలిపారు.

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కంమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676